ఉన్నత చదువులు.. మంచి ఉద్యోగాలు.. ప్రేమకు ప్రతిరూపంగా ముద్దులొలికే బాలుడు. ఆ అందమైన కుటుంబాన్ని చూసి విధికి కన్ను కుట్టింది. రోడ్డు ప్రమాదం ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. సాఫీగా సాగిపోతున్న వారి జీవితంలో అనుకోని ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. వాళ్లు రాత్రంతా కారు ప్రయాణం చేశారు. మరో గంటలో గమ్యస్థానానికి చేరుకునేవారు. అంతలోనే రోడ్డు ప్రమాదం. ఐదుగురు మృతి చెందారు. సతీష్, అతని భార్య మీనాక్షి, కొడుకు రిత్విత్ కన్ను మూశారు. నాలుగేళ్ల ఈ చిన్నారి తండ్రి గుండెలపై నిద్రిస్తూ అటే కానరాని లోకాలకు వెళ్లిపోయారు. వెనుక సీట్లో ఉన్న మరో చిన్నారితో పాటు ఒకరు మృతి చెందారు. ఈ విషాద ఘటన ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు వద్ద శనివారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం పాలయ్యారు.



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కారు

మృత్యువాత పడ్డ ఐదుగురు కుటుంబ సభ్యులు

తెల్లారిన జీవితాలు

- కోటేకల్లు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- మలుపు వద్ద రెండు కార్లు ఢీ
- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి దుర్మరణం
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు



- కన్నతండ్రి ఒడిలోనే శాశ్వతనిద్రలోకి బాలుడు
- అతివేగమే ప్రమాదానికి కారణం
- మంత్రాలయం శ్రీమఠానికి వెళ్తుండగా ఘటన
- మృతులంతా కర్ణాటక వాసులు


చిన్నారి రిత్విక్ మృత దేహాన్ని తీసుకు వస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు/ ఆదోని రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా మాలూరు తాలుకా నెల్లల్లి గ్రామానికి చెందిన కిష్టప్ప, సరస్వతమ్మలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో పెద్దకుమారుడు సతీష్(34)కు ఎనిమిదేళ్ల క్రితం బంగారుపేట తాలుకా, చిక్కహోసల్లి గ్రామానికి చెందిన వెంకటేషప్ప(72), గంగమ్మల కుమార్తె మీనాక్షి(32)తో వివాహం జరిగింది. వీరిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా బెంగళూరులో స్థిరపడ్డారు. వీరికి రిత్విక్(4) కుమారుడు సంతానం. ఇటీవల సతీష్ బెంగళూరు పట్టణంలో ఓ ఇంటిని కొనుగోలు చేశాడు. 15రోజుల క్రితం సొంత గ్రామమైన నెల్లల్లికి చేరుకున్నారు. ఈనెల 27వ తేదీన వారు కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లి రోజును ఘనంగా జరుపుకున్నారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకోవాలనే మొక్కుబడిలో భాగంగా సతీష్ దంపతులు, అత్తమామలతో కలిసి మంత్రాలయం వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం రాత్రి నెల్లల్లి గ్రామం నుంచి తన తమ్ముడు సుధాకర్ కారులో మిత్రుడు చేతన్ (డ్రైవర్)తో కలిసి రాత్రి 8గంటల సమయంలో అత్త మామ గ్రామమైన చిక్కహళ్లికి చేరుకున్నారు. అక్కడ అత్త, మామలు వెంకటేశప్ప, గంగమ్మ, వెంకటేశప్ప మనవడు బనిత్‌గౌడ్(5)ను ఎక్కించుకొని రాత్రి 10గంటల సమయంలో మంత్రాలయానికి బయల్దేరారు. వీరు ప్రయాణిస్తున్న కేఏ07బీ 9672 నంబర్‌గల షిఫ్ట్ డిజైర్ కారు శనివారం తెల్లవారు జామున 4:20 గంటల సమయంలో ఆదోని మండలం ఆరెకల్లు, ఎమ్మిగనూరు మండలం కొటేకల్లు మధ్యలో ఎన్‌హెచ్ 167 జాతీయ రహదారిలో ఉన్న మలుపు వద్దకు చేరుకుంది.


సతీష్(ఫైల్) మీనాక్షి వెంకటేశప్ప


రిత్విక్, బనిత్‌గౌడ్

మిగతా 7వ పేజీలో


ఘటనా స్థలిని పరిశీలిస్తున్న డీఐజీ కోయ ప్రవీణ్


సంఘటనా స్థలంలో కార్లు, పరిశీలిస్తున్న అధికారులు


నుజ్జునుజ్జు అయిన కారును పరిశీలిస్తున్న ఏఎస్పీ, డీఎస్పీ


సంఘటనా స్థలంలో పంచనామా చేస్తున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు


మృతుడు సతీష్‌ను కారులో నుంచి బయటకు తీసుకువస్తున్న అంబులెన్స్ డ్రైవర్లు

కర్నూలు జీజీహెచ్‌లో 38 'స్క్రబ్ టైఫస్' కేసులు



కర్నూలు హాస్పిటల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రాష్ట్రంలో 'స్క్రబ్ టైఫస్' జ్వరాల కేసులు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కర్నూలు జీజీహెచ్‌లో 38 పాజిటివ్ కేసులు నమోదైనట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం. ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చతో పాటు దద్దుర్లు ఏర్పడుతాయి. వారం, పది రోజుల వ్యవధిలో జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వణుకుతో పాటు జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే శ్వాసకోశ వ్యాధులతో పాటు వెన్నెముక ఇన్‌ఫెక్షన్, కిడ్నీల వైఫల్యానికి దారి తీసే అవకాశాలు ఉన్నాయి. స్క్రబ్ ట్రైపస్ వల్ల కలిగే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించడానికి కర్నూలు మెడికల్ కాలేజీలోని మైక్రోబయాలజీ ప్రయోగశాల అందుబాటులో ఉంది. అనుమానిత లక్షణాలున్న వారి నుంచి రక్తనమూనాలను మైక్రోబయాలజీ విభాగంలోని ఏలిసా టెస్టు ద్వారా నిర్ధారణ చేస్తామని సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఏడాది నవంబరు వరకు 203 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా.. వీటిలో 38 మందికి పాజిటివ్‌గా నిర్ధారించినట్లు తెలిపారు. స్క్రబ్ ట్రైఫస్ వ్యాధికి చికిత్స అందుబాటులో ఉందని యాంటి బయాటిక్స్ మందుల ద్వారా నయం చేయవచ్చునన్నారు.

కార్పొరేట్ వైద్యం అందిస్తాం

- మంత్రి టీజీ భరత్
- రూ.41 లక్షల ఖర్చుతో ఆధునిక గదులు



పెయింగ్ బ్లాక్‌లో అత్యాధునిక గదులను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్, కలెక్టర్ సిరి

కర్నూలు హాస్పిటల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏడు జిల్లాల ఆరోగ్య సంజీవిని అయిన కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు సేవలు అందిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం ఉదయం సర్వజన వైద్యశాలలో టీజీవీ ఫౌండేషన్ ద్వారా రూ.41 లక్షల సీఎస్ఆర్ నిధుల ద్వారా కేటాయించిన నాలుగు అత్యాధునిక సౌకర్యాలు గల పెయింగ్ బ్లాక్ రూమ్‌లను మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.ఏ. సిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వజన వైద్యశాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం పెయింగ్ బ్లాక్‌లో నాలుగు గదుల సముదాయాన్ని ఆధునీకరించి ప్రారంభించామన్నారు. ఇందులో ఒక సూట్ రూమ్ అని, మిగిలినవి మూడు ఏసీ గదులన్నారు. ఇవి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉన్నాయన్నారు. డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటాయన్నారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేయింగ్ బ్లాక్ విషయంలో మంత్రి అందించిన రూ.41 లక్షల సీఎస్ఆర్ నిధులతో అందుబాటులోకి రావడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే. చిట్టినరసమ్మ, డిప్యూటీ సూపరిటెండెంట్ డా. లక్ష్మీబాయి, సీఎస్ఆర్ఎంవో డా. పద్మజ, ఆర్ఎంవో డా. టీసీహెచ్ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, హెచ్‌డీఎస్ కమిటీ సభ్యులు డా. ప్రవీణ్, సాయిప్రదీప్ పాల్గొన్నారు.

ఇట్లయితే ఎట్ల?

- మంత్రి నియోజకవర్గంలోనే అధ్వానంగా రోడ్లు
- మెడికల్ కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించాలి
- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- అధికారులను చైర్మన్ ఇబ్బందిపెడుతున్నారని విమర్శలు
- వివాదాస్పదంగా ముగిసిన స్థాయీ సంఘ సమావేశాలు


సమావేశాలకు హాజరైన ఉమ్మడి జిల్లా జడ్పీటీసీలు, అధికారులు


మాట్లాడుతున్న ఎర్రబోతుల పాపిరెడ్డి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ. జనార్దన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న బనగానపల్లె నియోజకవర్గంలో ఆర్అంబీ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, అక్కడే ఇలా ఉంటే మిగిలిన చోట్ల పరిస్థితి ఏమిటని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆర్అండ్‌బీ అధికారులను ప్రశ్నించారు. తాను జడ్పీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొలిమిగుండ్ల మండలంలో కూడా రోడ్లు అధ్వానంగా ఉన్నాయని చైర్మన్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ మినీ సమావేశం భవనంలో ఏడు స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. చైర్మన్ అధ్యక్షత వహించగా సీఈవో జి. నాసరరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. పీపీపీ విధానంలో కాకుండా ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీలు నిర్వహిస్తే పేదలకు చదువుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పథకాలను మండల కేంద్రాల్లో తెలియజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మిగతా 7వ పేజీలో

చేనేతకు గుర్తింపు ప్రతిపాదనలు


చేనేత మగ్గాలను పరిశీలిస్తున్న అధికారులు

కోడుమూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో చేనేత కార్మికులు తయారు చేసిన సిల్క్ చీరలకు భౌగోళిక గుర్తింపు కోసం కొంత మంది చేనేత కార్మికులు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా హ్యాండ్‌లూమ్స్ శాఖ జిల్లా అధికారి నాగరాజరావు శనివారం కోడుమూరు పట్టణంలోని చేనేత కార్మికులు తయారు చేసిన పట్టుచీరలపై ఫీల్డ్ స్టడీ చేశారు. కార్మికులు తయారు చేసిన చీరలకు భౌగోళిక గుర్తింపు కోసం ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ సందర్భంగా నాగరాజరావు మాట్లాడుతూ భౌగోళిక గుర్తింపు పొందడంతో నకిలీ ఉత్పత్తులను నుంచి రక్షణ, అసలైన తయారీదారులకు చట్టబద్ధ హక్కులు లభిస్తాయని అన్నారు. అంతేకాకుండా జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని చెప్పారు. కోడుమూరు ప్రాంతంలో తయారు చేసే చీరలకు ప్రత్యేక బ్రాండ్ ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాండ్‌లూమ్స్ శాఖ అధికారులు, ప్రతినిధులు సత్యంబాబు, సుభజిత్‌సాహా, పుప్పాల శాంతి సాగర్‌రావు, చేనేత కార్మికులు బెనకన్న, శ్రీనివాసులు, నరేంద్ర పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.105.66 కోట్లు

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోడ్ల మరమ్మతులు, నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.105.66 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ సిరి తెలిపారు. రోడ్లుభవనాల శాఖ పరిధిలో 222.18 కిలోమీటర్ల పొడవున 30పనులకు ప్రభుత్వం ఈనిధులు మంజూరు చేసిందన్నారు. ఇందులో ధనాపురం-హొళగుంద రోడ్డు (25.80 కిలోమీటర్లు) నిర్మాణానికి రూ.13.70 కోట్లు, బైచిగేరి నుంచి పెద్దకడుబూరు రోడ్డు (13.750 కిలోమీటర్లు) నిర్మాణానికి రూ.6.40 కోట్లు, ఎమ్మిగనూరు, మాలపల్లి, కోసిగి రోడ్డు (12.00 కిలోమీటర్లు) నిర్మాణానికి రూ.7.40 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు.

కృత్రిమ అవయవాల నిర్ధారణ శిబిరం

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిసెంబరు 1 నుంచి 8వ తేదీ వరకు మెడికల్ అసెస్‌మెంటు కృత్రిమ అవయవాల నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్ష అదనపు పతక సమన్వయకర్త లోక్‌రాజ్ శనివారం తెలిపారు. డిసెంబరు 1న బీ. క్యాంపులోని కర్నూలు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో, 2వ తేదీన పత్తికొండ డిగ్రీ కళాశాల పక్కన భవిత సెంటర్, 3వ తేదీన కోడుమూరు జీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల, 4న ఎమ్మిగనూరు వైఎస్సార్ సర్కిల్ గాంధీ రోడ్డు పక్కన ఉన్న భవిత కేంద్రం, 5వ తేదీన మంత్రాలయంలోని రాఘవేంద్రనగర్ జిల్లా పరిషత్ పాఠశాల, 6న ఆలూరులోని కోయనగర్ భవితసెంటర్, 8న ఆదోని తిరుమల్‌నగర్‌లోని భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాల పిల్లలను పరిశీలించడానికి ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులు ఈ వైద్యశిబిరాలను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

డిప్యూటీ ఎంపీడీవోలుగా 25 మందికి పోస్టింగ్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి):ఏపీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థలను బలోపేతం చేయడంలో భాగంగా కర్నూలు జిల్లాకు పదోన్నతిపై కేటాయించిన 25 మంది డిప్యూటీ ఎంపీడీఓలను మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులుగా డిప్యూటేషన్‌పై కేటాయించారు. ఈ మేరకు 25 మండలాలలో పోస్టింగ్‌లు ఇస్తూ కలెక్టర్ డా.ఏ. సిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో జిల్లా పంచాయతీ పరిధిలో పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ ఎంపీడీఓలుగా నియమించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ జి.నాసరరెడ్డి డిప్యూటీ ఎంపీడీఓలకు పోస్టింగ్ ఉత్తర్వులు అందజేశారు.

5న మెగా పీటీఎం

కర్నూలు కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 5వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మెగా పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) 3.0 అంశంపై కలెక్టర్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఓ శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష పీఓ లోక్‌రాజ్ ఉన్నారు.

1 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు డిసెంబరు 1 నుంచి 3వ తేదీ వరకు డివిజన్ స్థాయిలో సబ్జెక్టుల వారిగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ శామ్యూల్ పాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి కేటాయించిన డివిజన్ల కేంద్రాలలో సబ్జెక్టుల వారిగా ఆయా తేదీల్లో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

స్టీరింగ్ రాడ్ విరిగి బస్సు బోల్తా

- కర్ణాటక ఆర్టీసీ బస్సుకు తప్పిన పెను ప్రమాదం
- ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు
- 27 మంది సురక్షితం


బస్సు డ్రైవర్‌ను విచారిస్తున్న పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్

తుగ్గలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్టీరింగ్ రాడ్ విరిగి కర్ణాటక ఆర్టీసీ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా 27మంది సురక్షితంగా బయట పడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు.. మండలంలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బెంగుళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు స్టీరింగ్ రాడ్ శనివారం తెల్లవారుజామున విరిగింది. బస్సు అదుపు తప్పి బోల్తాపడింది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నారు. కిరణ్, అనుశ్రీలకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్, తుగ్గలి ఎస్ఐ బాల నరసింహులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు వేరే బస్సులో సురక్షితంగా వారి గమ్యస్థానాలకు పంపారు.

తుంగభద్ర తీరం


సాహిత్యం

పద్య కవిత్వంలో 'తోపు'

గాయపడిన సీమ గుండె గానం


వెంటకృష్ణ కవిత్వం

కర్నూలు కల్చరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఈ ఓరుపును కళ్లారా భరిస్తున్నది తల్లి/యిది ఎన్ని తరాల శాపమో.. అలనాడు అంగట్లో రతనాలు అమ్మిన సీమ, అడుగడుగునా నిండైన చెరువులు, నదులుల, వాగులు, వంకలతో కళకళలాడుతూ, పచ్చని పైరు పొలాలతో అలరారిన రాయలసీమ నేడు నీళ్లింకని రాళ్ల సీమగా మారింది. అలనాడు కోస్తా, ఉత్తరాంధ్ర జనులు పనిగట్టుకొని వలస వచ్చి ఇక్కడి పంట భూములను ఆశ్రయించిన దృశ్యం నేడు ఎలా తెరమరుగై పోయింది. ఇప్పుడు సీమవాసులు కోస్తాంధ్ర ప్రాంతానికి వలస పోయే హృదయ విదారక దృశ్యం నిత్యకృత్యమై పోయింది. ఇలా గాయపడిన సీమ గుండె గానాన్ని నిరంతరంగా వినిపిస్తూ, రాయలసీమ వాస్తవిక రూపాన్ని ఆవిష్కరిస్తున్న బాధ్యత కలిగిన కవి వెంకటకృష్ణ. 1990లో లోగొంతుక పేరుతో కవిత్వ సృజనకు శ్రీకారం చుట్టిన వెంకటకృష్ణ కలం సీమలోని కరువు, ఒరుపును భరించలేక రాసిన కవిత్వమే పైన పేర్కొన్న కవిత. 'ఓ సీమ తల్లి! ఈ ఒరుపును కళ్లారా భరిస్తూ ఈ మూగ బాధను గుండెల నిండా ఎలా మోస్తున్నావమ్మా...' అంటూ సీమ తల్లి గుండె గొంతుకను బలంగా వినిపిస్తున్నాడు కవి. నాలుగు దశాబ్దాలుగా రాయలసీమలో రాజ్యమేలుతున్న కరుడు గట్టిన కరువు, కక్షలు, కార్పణ్యాలు వాటి వెనుక దాగిన పాలకుల కుట్రలు, కుతంత్రాలు, యువతలో నానాటికీ పెరగిపోతున్న అసహనం, వీటన్నింటినీ తన కవిత్వంలోనికి ఒంపి, తన హృదయ వేదనను లోకానికి వ్యక్తీకరిస్తున్న వెంకటకృష్ణ ఐదు కవితా సంపుటాలను వెలువరించారు. లోగొంతుక, దున్నేకొద్దీ దుఃఖం, కొన్ని రంగులు ఒక పద్యం, చినుకు దీవి, కంచెదాటే పాట...అనే కవితా సంకలనాల నిండా సీమ బతుకులలోని విషాదంతో పాటూ ప్రస్తుతం మారిన భారత సమాజంలోని సంక్లిష్టతలను, సంఘర్షణలను తన కవిత్వ శరాలకు గుచ్చి బలంగా సంధించాడు వెంకటకృష్ణ. సీమ ఆవేదనను ఆయన తన కథల్లో, కవిత్వంలో చూపిస్తున్నాడు. అప్పుడు రాసుకున్న శ్రీబాగ్ ఒప్పందపు అక్షరాలు ఏమయ్యాయి...సీమ నాయకులకు పట్టని ఈ సీమతల్లి గోడును ప్రజలే దిక్కులు పిక్కటిల్లేలా అందరికీ వినిపించాలని కవి బలంగా కోరుకుంటున్నాడు. మాన్యం భూములను వదలని విషపు వలయం గురించి, కుట్రదారుల సన్నాగాల గురించి వెంకటకృష్ణ చాలా పదునుగా వర్ణించాడు. బీరప్ప కత్తి పట్టా అంచులో వున్న పదును నిద్రపోతోంది... అది ఎప్పుడు ఒకసారి నిద్ర నుండి మేలుకొని ఈ వ్యవస్థ పని పట్టబోతోందని కవి హెచ్చరించిన తీరు పాఠకులను జాగృత పరుస్తుంది. ఈ ఐదు సంకలనాలలోని పదునైన కవితలను ఏరికూర్చి 'వెంకటకృష్ణ కవిత్వం' పేరుతో వర్తమాన కవులు, విమర్శకులు పుష్పాల శ్రీరాం, అనిల్ డ్యానీ హోరు ప్రచురణలు పేరుతో 2025 జూలైలో ప్రచురించారు. ఈ అత్యంత ప్రభావితమైన కవిత్వానికి ఇటీవల వెంకటకృష్ణ 'అమృతలత జీవన సాఫల్య పురస్కారం' అందుకున్నారు.



● ఎస్ఎండీ ఇనాయతుల్లా, కథా రచయిత, కర్నూలు

పద్య కవిత్వంలో..



కర్నూలు కల్చరల్ (ఆంధ్రజ్యోతి)


ఆయన జీవితం అందరిలా వడ్డించిన విస్తరిగా కాదు. హెచ్ఎస్ఎల్‌సీ పూర్తయ్యాక ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో పైకి వచ్చారు. యుక్త వయస్సులోనే జీవితాన్ని అర్థం చేసుకోవడంతో ఉద్యోగం వచ్చాక ఆ విలువలతోనే కొనసాగారు. ప్రస్తుత విశ్రాంత జీవితంలోనూ అదే ఆచరిస్తున్నాడు. ఇందతా ఆయన జీవిత నాణానికి ఒకవైపు అయితే...మరోవైపు ఆయన స్వతహాగా పద్య కవి. ఇప్పటికి నాలుగు పుస్తకాలు ప్రచురించారు. వచన కవిత్వం కూడా రాశారు. ఎందరో రచయితల ముద్రిత పుస్తకాలను చక్కని తన దస్తూరీతో తిరగరాసి, వారికి బహుమతిగా అందిస్తుంటారు. సాహితీ సభలకు, పుస్తక ముద్రణకు, సరస్వతీ దేవి విగ్రహాల స్థాపనకు ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇప్పటి వరకు 12పైగా అష్టావధాన కార్యక్రమాలు నిర్వహించారు. డెబ్బయ్ ఏడేళ్ల ప్రాయంలోనూ సాహితీ, ఆధ్యాత్మిక సేవా ప్రస్థానం సాగిస్తున్నారు. ఆయనే జిల్లా సాహితీ చరిత్రలో చెరగని ఓ దస్తూరి.. వెంకట్రామ్ తొపుదుర్తి.

- చక్కని చేతి రాతతో రచయితల పుస్తకాల తిరగరాత
- సేవ.. దాతృత్వం వెంకట్రామ్‌కు రెండు కళ్లు
- డెబ్బయ్ ఏడేళ్ల వయసులోనూ సాహితీ సేవా ప్రస్థానం



బాల్యం నుంచి సాహిత్యాభిలాష...

కర్నూలుకు చెందిన కవి వెంకట్రామ్ తొపుదుర్తి 1949 ఆగస్టు 5న జన్మించారు. తల్లిదండ్రులు నాగలక్ష్మమ్మ, రామేశ్వరరావు దంపతులకు ముగ్గురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల. ఆయన రెండో సంతానంగా జన్మించారు. తండ్రి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఆనాడు బతకలేక బడిపంతులు అనే నానుడి ఆ కుటుంబానికి అక్షరాలా వర్తించింది. చాలీ చాలని వేతనంతోనే కుటుంబ పోషణ సాగింది. కర్నూలు మున్సిపల్ హైస్కూల్‌లో నాటి హెచ్ఎస్ఎల్‌సీ 1966లో ఉత్తీర్ణుడైన వెంకట్రామ్ అనంతపురం పాలిటెక్నిక్ కళాశాలలో ఎల్ఈఈ సీటు లభించింది. అక్కడ అననుకూల వాతావరణంలో ఆయన చదువుకోలే పోయారు.



కుటుంబానికి ఆర్థికగా భారం కాకూడదని ఇంట్లోనే పాదరక్షలు తయారు చేసి అమ్మేవారు. తాను చదువుకున్న పాఠశాల ముందే కూరగాయలు పెట్టుకొని వ్యాపారం చేశారు. తీరిక సమయంలో చెక్క బొమ్మలు తయారు చేసేవారు. ఫొటో స్టూడియోలో డార్క్‌రూమ్‌లో ఫొటోలు ప్రింట్ చేసేవారు. తన జూనియర్లకు రికార్డులు, నోట్స్ రాసిపెట్టేవాడు. అలా స్వీయ సంపాదనతో డబ్బు విలువ బాగా తెలిసింది.



క్లస్టర్ యూనివర్సిటీ, కేవీఆర్ కళాశాల్లో తొపుదుర్తి నిర్మించిన చదువుల తల్లి విగ్రహ, మంటపాలు

మలుపు తిప్పిన ఉద్యోగ జీవితం...

జిల్లా ఎంప్లాయ్‌మెంటు కార్యాలయం ద్వారా వెంకట్రామ్‌కు సిల్వర్ జూబ్లీ కళాశాల్లో ఎల్‌డీసీ (లోయర్ డివిజనల్ క్లర్క్)గా ఉద్యోగం వచ్చింది. 1974లో ఉద్యోగంలో చేరారు. అలా అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తూ, ఎమ్మిగనూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో కార్యాలయ సూపరింటెండెంట్‌గా 2007 జూలై 31న పదవీ విరమణ చేశారు. ఉద్యోగ జీవితం సాహిత్యరంగం వైపు ఆయన్ను అడుగులు వేయించింది. తెలుగు భాషపై ఉన్న మమకారంతో ఎక్కడ సభలు, సమావేశాలు జరిగినా హాజరయ్యేవారు. అలా ఆయనకు జిల్లా సాహితీవేత్తలతో సాన్నిహిత్యం పెరిగింది. స్వయంగా కథలు, కావ్యాలు రాయడం ప్రారంభించారు. అలా పద్య రచనలో మంచి పట్టు సాధించారు. ఆయన స్వయంగా ఖర్చు పెట్టి ప్రముఖ అవధానులను కర్నూలుకు ఆహ్వానించి వారితో 12 అష్టావధానాలు నిర్వహించారు. ఎందరో అవధానులకు ఆర్థిక సహాయం అందించారు. 1978లో రాజ్యలక్ష్మితో వివాహం జరిగింది. ఇద్దరు కుమార్తెలు జ్ఞానేశ్వరి, అన్నపూర్ణ, కుమారుడు విద్యాసాగర్. వారు అధ్యాపకులుగా కొనసాగుతున్నారు.

పుస్తకాలను తిరగరాయడంలో ప్రత్యేక గుర్తింపు..

వెంకట్రామ్ తొపుదుర్తి హైస్కూలులో హెచ్ఎస్ఎల్‌సీ చదువుతున్న సమయంలో పాఠ్యపుస్తకాల కొరత బాగా ఉండేది. ప్రభుత్వం ముద్రించే పుస్తకాలు సకాలంలో అందక విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. అలా సీనియర్స్ వద్ద కొన్న పుస్తకాలే ఉపయోగించుకునేవారు. ఆ రోజుల్లో తెలుగు వాచకం పుస్తకం లభ్యం కాకపోవడంతో, ఒక సీనియర్ వద్ద తెచ్చుకున్న పుస్తకాన్ని అచ్చంగా ముఖచిత్రం నుంచి చివరి పేజీ వరకు చక్కని దస్తూరితో తిరగరాసి ఉపయోగించుకున్నారు. ఆ పుస్తకం ఆయన తర్వాత నాలుగైదు బ్యాచ్‌లకు ఉపయోగపడింది. పుస్తకాలను తిరగరాయడంలో ఉన్న ఆనందాన్ని గుర్తించిన ఆయన రచయితల పుస్తకాను తిరగరాస్తూ...వివిధ సందర్భాల్లో వారికే కానుకగా వాటిని అందించేవారు. అలా జిల్లాలో పుస్తకాలను చేతిరాతతో తిరగరాయడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.

సేవ.. దాతృత్వం రెండు కళ్లుగా...



సేవ, దాతృత్వ గుణాలు ఆయనకు రెండు కండ్లు. నగర శివారులోని తన భూమిని ఒక గోశాలకు దానం చేశారు. తనకు చదువులు నేర్పిన చదువుల తల్లికి గుర్తుగా క్లస్టర్ యూనివర్శిటీ ఆవరణలో గత నెల 29న రూ. 2 లక్షలు ఖర్చు చేసి సరస్వతి దేవి విగ్రహాన్ని నెలకొల్పారు. అలాగే నగరంలోని కేవీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఈ ఏడాది సెప్టెంబర్‌లో చదువుల తల్లి విగ్రహానికి రూ.1.50 లక్షలతో మండపం నిర్మించారు. అనేక మంది అవధానులకు అవధాన కార్యక్రమాలకు విరాళాలు అందించారు. పద్య రచయితలను ప్రోత్సహించేందుకు, తెలుగు భాషాభివృద్ధికి వివిధ సంస్థలకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. వెంకట్రామ్ తొపుదుర్తి కందపద్యాలతో కూడిన 'శరణు శివ చరణము' పుస్తకాన్ని ముద్రించారు. ఆటవెలది రూపంలో 'తొపుదుర్తి మాట', వచన కవిత్వంలో 'అధర్మ దండనము', తేట గీతులతో 'శ్రీనివాస' వంటి పుస్తకాలు రచించారు. ప్రస్తుతం ముద్రణలో 'వరద వెంకటేశ' త్వరలో విడుదల చేయనున్నారు.

చౌడేశ్వరీమాత ఆలయ చైర్మన్‌గా నాగార్జునరెడ్డి



బనగానపల్లె, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శక్తిక్షేత్రమైన నందవరం చౌడేశ్వరీమాత ఆలయ చైర్మన్‌గా నందవరానికి చెందిన టీడీపీ నాయకుడు పీవీ నాగార్జునరెడ్డిని నియమించినట్లు ఆలయ అసిస్టెంటు కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగార్జునరెడ్డిని నియమిస్తూ దేవదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పాలకవర్గం సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, నందవరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. అధ్యక్షుడిగా నాగార్జునరెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యులుగా చింతా శ్రీనివాసులు, ఇనకండ్ల సుదర్శనరావు, ఎర్రజోడు లోకేశ్, కుమ్మరి శ్రీనివాసులు, ముక్కర హారిక, బొంతల శశికళ, ఉట్టి శారద, తప్పెట కుళాయమ్మ, చెర్వుపల్లె రాజేశ్వరి, డి. బాల దస్తగిరి, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా కాసుల నాటి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

కర్నూలు బ్లడ్ బ్యాంక్‌కు గుర్తింపు



కర్నూలు జీజీహెచ్‌లోని బ్లడ్ బ్యాంకు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఉన్న రక్తనిధి కేంద్రం స్టేట్ బెస్ట్ బ్లడ్ బ్యాంకుగా ఎంపికైనట్లు డీఎంహెచ్‌వో ఎల్.భాస్కర్ తెలిపారు. అలాగే కర్నూలు జీజీహెచ్‌లో ఉన్న ఐసీటీసీ కేంద్రానికి కూడా రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు వెల్లడించారు. కర్నూలు జీజీహెచ్ బ్లడ్ బ్యాంకు ఎక్కువ రక్త శిబిరాలు నిర్వహించడంతో పాటు ఈ-రక్తకోస్ ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో ముందుంటడంతో స్టేట్ బెస్ట్ బ్లడ్ బ్యాంకుగా ఎంపికైందన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం రోజులైన డిసెంబరు 1 విజయవాడలో ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఈ రెండు అవార్డులు అందజేస్తున్నట్లు ఏపీ శాక్స్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ ఆలీహైదర్ తెలిపారు.

మహానందిలో ఆన్‌లైన్ సౌకర్యాలు

మహానంది, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భక్తులు మహానందీశ్వరుని దర్శనం, వసతి గదులను బుక్ చేసుకోవడం మొదలైన వాటిని బుక్ చేసుకోడానికి ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహానంది క్షేత్రంలో ఆన్‌లైన్ పద్ధతిలో సేవా దర్శనం, వసతి గదులు, ప్రసాదాల కొనుగోలు వంటివి బుక్ చేసుకొనే విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. .

శ్రీశైలంలో బుల్లితెర నటులు



శ్రీశైలం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను యాంకర్ శ్రీముఖి, బుల్లితెర నటుడు అవినాశ్ దర్శించుకున్నారు. శనివారం తెల్లవారుజామున ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు అభిషే కాలు కుంకుమార్చనలు చేసుకున్న వారికి అర్చక వేదపండితులు వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి నల్లారెడ్డి

అధ్యాపక, నాటక, న్యాయవాద, సాహితీ రంగంలో రాణింపు

కళ

ఆదోని, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నాటకరంగం అనగానే గుర్తుకొచ్చేది వేదిక, తెర వెనక కృషి, సంభాషణలు, పాత్రలలోని లోతులు. కానీ ఆ పాత్రలకు ప్రాణం పోసేది నటుడు. అలాంటి విశిష్ట నటుడు ఆదోనికి చెందిన నల్లారెడ్డి. ఆయనకిచ్చే ఏ ప్రాత అయినా కేవలం నటించడం కాదు. ఆ ప్రాతలో తానే మమేకమై జీవిస్తారు. దుర్యోధనుడి ఆగ్రహం, అహంకారం, గాంభీర్యాన్ని అలవోకగా ప్రదర్శిస్తూ రాణిస్తున్నారు ఆయన. ఒకే నాటకంలో రెండు విభిన్న పాత్రలు పోషించడం అనేది సాధారణంగా చాలా కష్టమైన పని. స్వరం, శరీర భాష, భావోద్వేగం అన్నింటిలోనూ తేడా చూపించాల్సి ఉంటుంది. ఈ సవాల్‌ను సులువుగా జయించి ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాడు నల్లారెడ్డి. నాటకరంగంతో పాటు ఉపాధ్యాయ వృత్తిలోనూ ఆయన విశిష్టమైన స్థానం సంపాదించారు. అధ్యాపకుడిగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే మరో వైపు నాటక రంగంలో కూడా రాణిస్తున్నారు. అధ్యాపక వృత్తి, నాటక రంగంతో పాటు కవిత్వంలోనూ ఆయన నేర్పరి. లోతైన ఆలోచనలను సరళమైన పదాలతో చెప్పగల ఆయన శైలి పాఠకుల మనసును తాకుతుంది. కవిత్వం ద్వారా సమాజంలోని సున్నితమైన అంశాలను వెలికితీసి ఆలోచింపజేయగల శక్తి ఆయన సాహిత్యంలో ప్రతిఫలిస్తుంది. వీటికి తోడు న్యాయవాద వృత్తిలోనూ నల్లారెడ్డి తన ప్రతిభను చాటుకున్నారు. సమాజ సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించడంలో ఆయన తన న్యాయవాద వృత్తిని కూడా కొనసాగిస్తున్నారు. నటుడిగా, ఉపాధ్యాయుడిగా, న్యాయవాదిగా, కవిగా ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలిచిన నల్లారెడ్డి పొందిన అవార్డులు, రివార్డులు ఆయన ప్రతిభకు నిదర్శనం.



అర్జునుడి వేషధారణలో



కృష్ణుడి వేషధారణలో నల్లారెడ్డి

నాటకాలపై తాత పెద్ద గోవిందప్ప, తండ్రి గొంగల మునెప్పల ద్వారా ఆసక్తి పెంచుకున్న ఆయన, 1998 నుంచి నిరంతరంగా ఈ రంగంలో కొనసాగుతున్నారు. పడకసీనులో కృష్ణుడిగా, భవానీ శంకరుడు, బిల్వమంగళుడు చింతామణి నాటకం, సత్యహరిశ్చంద్రలో కాటికాపరిగా, నారదుడు, దుర్యోధనుడి పాత్రల్లో రాణించారు. అదేవిధంగా బాలనాగమ్మ నాటకంలో కార్యవర్ది రాజుగా, భువనవిజయం నాటకంలో ధూర్జటిగా తన ప్రతిభను కనబరిచారు. నల్లారెడ్డి కళాసేవలకు గాను శ్రీకృష్ణదేవరాయలు పంచ శతాబ్ది ఉత్సవాల్లో ఉత్తమ అవార్డు అందుకున్నారు. జిల్లాస్థాయి ఉగాది అవార్డులతో పాటు, తిరుపతిలో జరిగిన ఉత్సవాల్లో ఆయన పలు అవార్డులు, సత్కారాలు అందుకున్నారు.

నేడు దండెబోయిన స్మారక పురస్కార ప్రదానోత్సవం

కర్నూలు కల్చరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కర్నూలులోని సాహితీ సదస్సు, తెలుగు భాషా వికాస ఉద్యమం, ప్రభుత్వ ఉన్నత విద్యా అధ్యయన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'దండెబోయిన బాలరంగయ్య-పాపులమ్మ స్మారక పురస్కార' ప్రదానోత్సవం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు డాక్టర్ దండెబోయిన పార్వతీదేవి, లక్ష్మయ్య, దండెబోయిన రమేష్‌లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు, బి.క్యాంపులోని ప్రభుత్వ విద్యా అధ్యయన కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌యూ, క్లస్టర్ యూనివర్సిటీల వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు హాజరవుతారన్నారు. సభాధ్యక్షులుగా ప్రభుత్వ ఉన్నత విద్యా అధ్యయన సంస్థ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ ఆదినారాయణరెడ్డి, విశిష్ట అతిథిగా క్లస్టర్ వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా గాడిచర్ల ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేసీ కల్కూర హాజరవుతారని తెలిపారు. ఈ సభలో రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య, సాహితీ సదస్సు కార్యదర్శి జేఎస్ఆర్‌కే శర్మ, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు కళారత్న పత్తి ఓబులయ్య, మంత్రాలయం ఏవో ఎల్.మాధవశెట్టి, కరివే న నిత్యాన్న దాన సత్రం కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్, బీఎడ్ కళాశా ల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ పాల్గొంటారన్నారు. ఆశుప్రసంగం చేస్తారని తెలిపారు. అనంతపురం జిల్లా లేపాక్షికి చెందిన సింధే రామమూర్తి బృందానికి పురస్కారం ప్రదానం చేస్తామని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ బాధితులకు న్యాయం

కలెక్టర్ రాజకుమారి

నంద్యాల నూనెపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు జిల్లా యంత్రాంగం న్యాయం చేస్తుందని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఆమె అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో బాధితుల పట్ల అధికార యంత్రాంగం తక్షణ స్పందనతో ముందుకు రావాలని సూచించారు. కమిటీ సభ్యులు చేసిన సూచనలను క్షేత్రస్థాయిలో విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2025 వరకు 343 మంది నిందితులపై ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని, 570 మంది బాధితులకు రూ.7.84 కోట్ల పరిహారం అందించామన్నారు. సెప్టెంబరు 2025 నుంచి నవంబరు 2025 వరకు 22 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయని, 69 మంది బాధితులకు రూ.90.12 లక్షలు పంపిణీ చేసినట్లు వివరించారు. కేసులన్నింటినీ క్షేత్రస్థాయిలో విచారించి న్యాయం చేస్తామని ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, అదనపు ఎస్పీ యుగందర్‌బాబు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, డీఆర్వో రామునాయక్, నంద్యాల, డోన్ ఆర్డీవోలు విశ్వనాథ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన ఎస్పీ, జాయింట్ కలెక్టర్

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు

జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు రాజకుమారి స్పష్టం చేశారు. శనివారం ఆమె కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఎస్పీ సునీల్ సెరాన్‌తో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల అరికట్టడంలో మొత్తం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, అదనపు ఎస్పీ యుగంధర్‌బాబు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్సీ, ఎస్టీ కోర్టు-కర్నూలు) వై.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి చొరవ చూపాలి

● జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి

కర్నూలు లీగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 13వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ధి అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టులో జిల్లాలోని న్యాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, రాజీకి వీలున్న కాంపౌండబుల్ క్రిమినల్, ఎక్సైజ్, చెక్‌బౌన్స్ కేసులను ఈ లోక్ అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయ సేవాసదన్ భవన్‌లో ప్రతి రోజూ ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్‌లను ఏర్పాటుచేసి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు ఉపయోగించుకుని కేసుల నుంచి ఉపశమనం పొందాలని కోరారు. వీసీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బి.లీలా వెంకట శేషాద్రితో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలోని న్యాయాధికారులందరూ పాల్గొన్నారు.

ముగిసిన బేస్‌బాల్ జిల్లా స్థాయి పోటీలు



విజేతలకు జ్ఞాపికను అందిస్తున్న అధికారులు

ఆళ్లగడ్డ, నవంబరు 30(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి బేస్‌బాల్ క్రీడాకారుల ఎంపికలో భాగంగా మండలంలోని అహోబిలంలో మూడు రోజులుగా జరుగుతున్న క్రీడాపోటీలు శనివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలవగా శ్రీకాకుళం, విశాఖపట్నం, కడప జట్లు వరుసగా రెండు, మూడు, నాలుగో స్థానాల్లో నిలిచాయి. గెలుపొందిన వారికి జ్ఞాపికలు, షీల్డులు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శంకరప్రసాద్, వీఆర్వో హరినాయక్ అందించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిజయవిజంగ్, సెక్రెటరీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

7న హిందూ సమ్మేళన పాదయాత్ర



గోడ పత్రికలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కోడుమూరు, నవంబరు 29 (ఆంధ్ర జ్యోతి):కోడుమూరు పట్టణం లో డిసెంబరు 7న హిందూ సమ్మేళన మహా పాదయాత్ర జరుగుతుందని లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి శనివారం తెలిపారు. పట్టణంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం, గాలి గోపుర నిర్మాణ సందర్శన నిమిత్తం విజయవాడ అష్టాక్షరీ పీఠం రామానుజ జీయర్ స్వామి, నారాయణపేట మండలంలోని అంబాత్రయ పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీస్వామి వస్తారని, ఈ సందర్భంగా రామాలయం నుంచి లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు హిందూ సమ్మేళన మహాపాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.

తెల్లారిన జీవితాలు!

(5వ పేజీ తరువాయి)

. అక్కడ ఎదురుగా ఆదోని వైపునకు వస్తున్న ఏపీ39 ఎస్ఎస్2020 నంబర్ గల ఫార్చునర్ కారు ఒకటికొకటి వేగంగా ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో దంపతులు సతీష్ కుమార్, మీనాక్షి, వారి కుమారుడు రిత్విక్‌తో పాటు మీనాక్షి తండ్రి వెంకటేషప్ప, మేనల్లుడు బనిత్‌గౌడ్‌లు కారులోనే ఇరుక్కొని మృత్యువాత పడ్డారు. మీనాక్షి తల్లి గంగమ్మ, డ్రైవింగ్ చేస్తున్న చేతన్‌లకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. అలాగే ఫార్చునర్ కారులో ప్రయాణిస్తున్న అశోక్, జాహ్నవి, రాధికతో పాటు డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. గాయపడిన వారిని హుటాహుటిన ఆదోనిలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గంగమ్మ, చేతన్‌లను మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.




కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగమ్మ, చేతన్



మాట్లాడుతున్న కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

కూలిన కలల సౌధం...

సతీష్, మీనాక్షి ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ బెంగళూరులో స్థిరపడ్డారు. సంపాదించినదాంట్లో కొంత పోగు చేసి బెంగళూరులోనే నివాసం ఉండడానికి ఓ ఇంటిని కొనుగోలు చేశారు. ఆ సంతోషాన్ని తల్లిదండ్రులతో పంచుకొని మూడు రోజుల క్రితం తమ వివాహ వేడుకను జరుపుకొని బెంగళూరుకు వెళ్లేలోపు మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శనం చేసుకోవాలని మొక్కుకున్నారు. అందులో భాగంగానే కారులో భార్య, కొడుకు, అత్తా, మామ, అల్లుడితో కలసి సతీష్ కారులో రాత్రి పదిగంటలకు అత్తమామల స్వగ్రామం నుంచి మంత్రాలయానికి బయల్దేరారు. మధ్యమధ్యలో తీపిజ్ఞాపకాలను నెమరువేసుకుంటూ వారి ప్రయాణాన్ని సాగించారు. శనివారం ఉదయం దైవదర్శనం చేసుకొని తిరిగి సొంత గ్రామానికి చేరుకోవాలని రెండు రోజుల్లో బెంగళూరుకు వెళ్లి విధులకు వెళ్లాలని సతీష్, మీనాక్షి మాట్లాడుకున్నారు. చల్లగాలికి నిద్ర రావడంతో మాట్లాడుతూ.. మాట్లాడుతూ ఎవరి సీట్లలో వారు కునుకు తీశారు. సతీష్ ముందు సీటులో తన కుమారుడు రిత్విక్‌ను ఒడిలో కూర్చొ బెట్టుకున్నాడు. వెనక్కి సీటులో భార్య మీనాక్షి, తన అమ్మ, నాన్నలు, అన్న కుమారుడు బనిత్‌గౌడ్ కూర్చొని నిద్రలోకి జారుకున్నారు. ఒక గంటలో మంత్రాలయం రాఘవేంద్రస్వామి క్షేత్రానికి చేరుకోవాల్సిన వారు కారు ప్రమాదంలో కన్నుమూశారు.

నాన్న ఒడిలోనే చివరిశ్వాస

ఏబిడ్డకైనా తన నాన్న ఒడి మృత్యుఒడి అవుతుందా? కాదు.. కానీ చిన్నారి రిత్విక్ విషయంలో మాత్రం తన నాన్న ఒడే మృత్యు ఒడి అయింది. 'నాన్నా నేను అమ్మతో ఉండను. నీతోనే కూర్చుంటా' అంటూ గారాం చేసిన బాలుడు రిత్విక్‌ను తండ్రి చేరదీసి తన ఒడిలో పడుకోబెట్టుకుని జోకొట్టి నిద్రపుచ్చాడు. కుమారుడు నిద్రలోకి జారుకోగానే సతీష్‌కూడా కునుకు తీశాడు. ఘోర రోడ్డు ప్రమాదం జరిగి వీరు ప్రయాణిస్తున్న కారు, ఎదురుగా వస్తున్న కారు ఒకటికొకటి ఢీకొనడంతో కూర్చున్న చోటే తండ్రి కొడుకులు విగత జీవులయ్యారు. ఈ భయానక దృశ్యాన్ని చూసిన స్థానికులు 'అయ్యో పాపం.. దేవుడు ఎంత పనిచేశాడు.. పసికందులను సైతం తీసుకెళ్లాడు.. పాపం తండ్రి ఒడిలోనే ఆ కొడుకు చనిపోయాడు...' అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

బతికించిన ఎయిర్‌బ్యాగ్స్!

విశాఖపట్నానికి చెందిన అశోక్ చౌదరి.. భార్య రాధిక, కుమార్తె జాహ్నవితో కలసి ఆదోనికి బయలుదేరారు. వారి సమీప బంధువుల రిసెప్షన్ ఉండటంతో విశాఖ నుంచి విమానంలో హైదరాబాదు చేరుకున్నారు. అక్కడి నుంచి ఆదోనికి చెందిన ఫార్చునర్ కారులో ఆదోనికి బయల్దేరారు. వీరి వాహనం ఆరేకల్లు, కొటేకల్లు మధ్యలోకి రాగానే ఎదురుగా వస్తున్న కర్ణాటక కారు ఒకటికొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో కర్ణాటక కారులో ప్రయాణిస్తున్న ఐదు మంది మృతి చెందగా ఇద్దరు గాయపడ్డారు. కాని వీరు ప్రయాణిస్తున్న ఫార్చునర్ కారుకు ప్రమాదం జరిగిన వెంటనే ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్ప గాయాలతో మాత్రమే బయటపడ్డారు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఐజీ

కొటేకల్లు, ఆరెకల్లు గ్రామాల మధ్య జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సమాచారం తెలుసుకున్న కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఏఎస్పీ హుసేన్‌పీరా, జేసీ నూరుల్ కామర్, ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తెల్లవారు జామున 4:20 గంటలకు ప్రమాద సంఘటన జరగడంతో సమాచారం తెలుసుకున్న డీఎస్పీ భార్గవి, సీఐలు చిరంజీవి, శ్రీనివాసులు, మంజునాథ్, నల్లప్ప, రామాంజులు, ఎస్ఐలు శ్రీనివాసులు, మల్లికార్జున, రామాంజనేయులు, తహసీల్దార్ శేషఫణి, పోలీసు సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అంబులెన్స్‌లను పిలిపించుకొని గాయపడిన వారిని ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. అలాగే కారులో ఇరుక్కుపోయిన ఐదుగురి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న మృతుల బంధువులు ఆస్పత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.



నుజ్జునుజ్జు అయిన కారును పరిశీలిస్తున్న ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం

ఎమ్మిగనూరు రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కొటేకల్లు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధాకరమని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ విచారం వ్యక్తం చేశారు. ఎదురెదురుగా వస్తు రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృత్యువాత పడ్డారన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. అయినప్పటికీ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం శోచనీయమన్నారు. మలుపుల వద్ద బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు రాత్రివేళల్లో ఫేష్‌వాష్ వంటి కార్యక్రమాలను చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశించామన్నారు. వాహనదారులు కూడా రోడ్డు భద్రతానియమాలను పాటించాలన్నారు.

ఐదుగురి మృతిపై మంత్రి బీసీ దిగ్ర్భాంతి



బనగానపల్లె, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై రోడ్డు భవనాల శాఖామంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి శనివారం దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడడం, మృతుల్లో చిన్నారులు ఉండడంపై మంత్రి విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సం తాపం తెలిపారు. గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి బీసీ కర్నూలు ప్రభుత్వ వైద్యులను ఆదేశించారు.

బాధితులను పరామర్శించిన మంత్రి భరత్



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి, కలెక్టర్

కర్నూలు హాస్పిటల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు గ్రామ సమీపంలో జరిగిన కారు ప్రమాద బాధితులను మంత్రి టీజీ భరత్, కలెక్టర్ ఏ.సిరి పరామర్శించారు. శనివారం ఉదయం పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కలెక్టర్‌లు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న గంగమ్మ, డ్రైవర్ చేతన్‌లను కలిసి భరోసానిచ్చారు. వారి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

ప్రమాద సంఘటన చాలా బాధాకరం: బీవీ



మంత్రాలయం పుణ్య క్షేత్రం దర్శనార్థం వచ్చిన కర్ణాటక భక్తులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కొటేకల్లు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటనను ఆయన పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు, మృతదేహాల అప్పగింత తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్ర్భాంతిని వ్యక్తం చేశారు.



కారులో కూర్చున్న చోటే మృతి చెందిన మీనాక్షి



ప్రమాద స్థలంలో మృతి చెందిన వెంకటేశప్ప



కారులోనే మృతి చెందిన సతీష్



ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో రోదిస్తున్న మృతుల బంధువులు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

మొక్కజొన్న పంటపై గడ్డి మందు పిచికారి

బనగానపల్లె, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని పసుపులలో గుర్తు తెలియని వ్యక్తులు పచ్చని మొక్కజొన్న పంటపై గడ్డిమందు పిచికారి చేసినట్లు బాధిత రైతు రమాదేవి శనివారం తెలిపారు. వివరాలు.. గ్రామానికి రమాదేవి అనే మహిళా రైతు తన రెండెకరాల పొలంలో మొక్కజొన్న సాగు చేసింది. పంట బాగా పెరిగింది. తనపై వ్యక్తిగత కక్షలను మనసులో పెట్టుకొని మొక్కజొన్న పైరుపై గడ్డిమందు చల్లడంతో పైరు పూర్తిగా ఎండిపోయింది. రూ.70వేలు పంట నష్టం వాటిల్లినట్లు మహిళా రైతు తెలిపారు. బాధితులపై చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు

బిల్లులు ఆదివారం కూడా చెల్లించొచ్చు

కల్లూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులు 30వ తేదీ (ఆదివారం) కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు డివి జన్లలోని అన్ని బిల్లు చెల్లింపు కేంద్రాలు యధావిధిగా పనిచేస్తాయని ఎస్ఈ సూచించారు. ఈఅవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకుని బిల్లులు చెల్లించాలని కోరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం:

విద్యుత్ మరమ్మతు పనుల్లో భాగంగా సంతోష్‌నగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు డివిజన్ ఈఈ టి.శేషాద్రి తెలిపారు. ఈమేరకు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సంతోష్‌నగర్, శ్రీలక్ష్మీస్కూల్ ఏరియా, అనురాగ్ ఎస్టేట్, టాటా షోరూం ప్రాంతాల్లో కరెంట్‌కోత ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని ఏడీఈ నాగప్రసాద్ తెలిపారు.

డిగ్రీలో తొమ్మిది మంది డిబారు

కర్నూలు అర్బన్ నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ 5వ సెమిస్టర్లో తొమ్మిది మంది విద్యార్థులు డిబారు అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఉమ్మడి జిల్లాలోని 27 పరీక్ష కేంద్రాల్లో 6,900 మంది దరఖాస్తు చేసుకోగా 6,383 మంది హాజరై పరీక్షలు రాశారని పేర్కొన్నారు.

ఉద్యోగి మృతదేహం కోసం గాలింపు

పాణ్యం, నంద్యాల టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : నంద్యాల పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి పుల్లయ్య(60) మృతదేహం కోసం శనివారం పాణ్యం సీఐ కిరణ్‌కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేంద్రకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కుందూనదిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈనెల 14 వతేదీన హత్య చేసి పాణ్యం మండలం మద్దూరు వద్ద కుందూనదిలో మృతదేహాన్ని వేసినట్లు నిందితులు తెలపడంతో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గోస్పాడు మండలం తేళ్లపురి వద్ద మృతదేహాన్ని గుర్తించినట్లు వారు తెలిపారు.

నంద్యాల శ్యాం నగర్‌కు చెందిన పుల్లయ్య కుమారుడు ఆదిత్యప్రసాద్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి త్రీటౌన్ పోలీసులు దర్యాప్తు చేశారు. ఈనెల 14 ఆయనను హత్య చేసి మద్దూరు వద్ద కుందూలో పడేసినట్లు నిందితులు తెలపడంతో పోలీసులు గాలించి వెలికి తీశారు. మృత దేహానికి వైద్యులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

హిట్ అండ్ రన్ కేసులపై దృష్టి పెట్టండి

● న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి

కర్నూలు లీగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నమోదైన హిట్ అండ్ రన్ కేసులపై దృష్టి సారించి వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక న్యాయ సేవా సదన్ భవన్‌లో హిట్ అండ్ రన్ కేసులపై ఏర్పాటైన జిల్లా స్థాయి అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న హిట్ అండ్ రన్ కేసుల పురోగతిపై ఆయన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం అందించే సహాయంతో పాటు బీమా మొత్తం కూడా బాధితులకు తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి రెవెన్యూ, ట్రాన్స్‌పోర్ట్, ఆర్ అండ్‌బీ, డీఎంహెచ్‌వో పోలీసు అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో భూవివాదం

● ఇద్దరి మధ్య గొడవ, ఒకరికి తీవ్ర గాయం



గాయపడ్డ రవిశంకర్‌గౌడ్

కర్నూలు రూరల్ నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కర్నూలు రూరల్ మండల తహసీల్దార్ కార్యలయ ఆవరణలో శనివారం ఇద్దరి మధ్య భూ వివాదం చోటుచేసుకొంది. కార్యాలయానికి విచారణకు వచ్చిన ఆ ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగి గొడవకు దిగారు. ఇందులో ఒకరి తలకు తీవ్ర గాయమైంది. రెవెన్యూ అధికారులు చికిత్స కోసం ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కర్నూలు రూరల్ మండలం భూపాల్‌నగర్‌కు చెందిన గురునాథ్ 2024లో మాజీ సైనికుడు గోపాల్ నుంచి నందనపల్లె పంచాయతీ పి. రుద్రవరం మజరా పరిధిలోని సర్వేనెంబరు 608- హెచ్‌లో 2.50ఎకరాలు కొన్నారు. నందికొట్కూరు మండలం తాటిపాడు గ్రామానికి చెందిన ఈడిగ రవిశంకర్‌గౌడ్ కొన్నేళ్ల క్రితం భూపాల్‌నగర్ (అమ్మమ్మ ఊరు)కు వచ్చి స్థిరపడ్డారు. గురునాథ్ కొన్న పొలం పక్కన్నే రవిశంకర్‌కు మూడెకరాల భూమి ఉం ది. ఇది ప్రభుత్వ భూమి కావడంతో కృష్ణమోహన్‌రెడ్డి తహసీల్దార్ హయాంలో రవి పట్టా పాసుబుక్కు తెచ్చుకున్నారు. వీరి ఇద్దరూ రస్తా విషయంలో పలుమార్లు గొడవ పడ్డారు. తన పొలంలోని అర ఎకరా రవిశంకర్ అక్రమించాడని గురునాథ్ ఆరోపిస్తున్నారు. ఈ వివాదం ఏడాదిన్నర నుంచి తహసీల్దార్ వద్ద నడుస్తోంది. ఒరిజనల్ పత్రాలతో విచారణకు రావాలని శనివారం తహసీల్దార్ రమేషబాబు వీరిద్దరిని పిలిపించారు. శనివారం వీరు కార్యాలయానికి రాగానే ఒకరినొకరు దూషించుకుంటు ఘర్షణపడ్డారు. ఈ వివాదంపై రెండో పట్టణ పోలీసులకు తహసీల్దార్ సమాచారం ఇచ్చారు. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు సర్టిఫికెట్లు

కర్నూలు హాస్పిటల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో గుర్తింపు పొందిన ట్రాన్స్‌జెండర్లకు సర్టిఫికెట్లను హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. 17మంది ట్రాన్స్‌జెండర్లు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోగా, ఇందులో 16మంది అర్హులుగా గుర్తించారు. శనివారం ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన శిబిరంలో ట్రాన్స్‌జెండర్లకు సర్టిఫికెట్లను అందజేశారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎంతగానో వాటికి దోహదపడుతాయని పేర్కొన్నారు. గుర్తింపు సర్టిఫికేట్లు పొందడం ద్వారా విద్యా, వైద్యం, ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాలు లబ్ధి పొంద వచ్చన్నా రు. కార్యక్రమంలో ఏఆర్ఎంవో డా.సునీల్ ప్రశాంత్, విజయ మహిళా మండలి ప్రోగ్రాం మేనేజర్ విజయ, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం రాధ పాల్గొన్నారు.

ఇట్లయితే ఎట్ల?

5వ పేజీ తరువాయి

ఆర్‌టీఓ అధికారులు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్థాయి సంఘ సమావేశాలకు రాని జిల్లా అధికారులకు నోటీసులు జారీ చేయాలని జడ్పీ సీఈఓను ఆదేశించారు.

● కూటమి ప్రభుత్వంపై చైర్మన్ నిందలు...

జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో ప్రతి స్థాయి సంఘ సమావేశంలో కూటమి ప్రభుత్వంపై నిందలు మోపుతూ అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. మండలాల్లో సమస్యలను జడ్పీటీసీలు అడగాల్సి ఉండగా చైర్మనే అడుగుతున్నారు. ప్రతి శాఖకు సంబంధించిన సమస్యలపై చైర్మన్ విసిగిస్తున్నారని అధికారులు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలోకి తీసుకువస్తున్న విషయం స్థాయి సంఘ సమావేశాలో చర్చించడం సరికాదు. కావాలనే ఈ అంశాన్ని కూడ చైర్మన్ ఇందులో ప్రస్తావించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

● జడ్పీటీసీలు ఏమన్నారంటే..

చంద్రన్న బీమా పథకాన్ని పక్కాగా అమలు చేయాలని..కేవలం పబ్లిసిటీ కోసమే దీన్ని తీసుకువచ్చారని కొత్తపల్లి జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లు ఇంకా పూర్తి కాలేదనీ, కూటమి ప్రభుత్వం ఇళ్లు ఇస్తామని మళ్లీ చెబుతున్నదనీ, అవి ఎన్నటికి పూర్తి కావాలని వెల్దుర్తి జడ్పీటీసీ సుంకన్న అన్నారు. జీన్‌లోని వంద పడకల ఆసుపత్రిలో వైద్యులు నార్మల్ డెలివరీలు చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారని జడ్పీటీసీ రాజకుమార్ విమర్శించారు. బ్రాహ్మణకొట్కూరులో కాలువలు శుభ్రం చేయడం లేదని జడ్పీటీసీ ఆవేదన వ్యక్తం చేశారు. మండల సమావేశాలకు పంచాయతీ కార్యదర్శులు రావడము లేదని ఓర్వకల్లు జడ్పీటీసీ రంగనాథ గౌడు డీపీఓకు ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో జడ్పీటీసీలు, సుధాకర్‌రెడ్డి, సుంకన్న, రంగనాథ గౌడు, సుంకన్న, పోచా జగదీశ్వరరెడ్డి, , ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి బలవన్మరణం

చాగలమర్రి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఫ్యాన్‌కు ఉరేసుకొని ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈఘటన చాగలమర్రిలో శనివారం చోటుచేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. గ్రామంలోని డిగ్రీ కళాశాల సమీపంలో దస్తగిరి (27) అనే యువకుడు నివాసం ఉంటున్నాడు. మూడేళ్ల క్రితం వివాహమైంది. ఇటీవల కుటుంబకలహాలు అధికమయ్యాయి. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో అతడు ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు చూసేసరికి మరణించాడు. మృతుడికి భార్య, కూతురుఉన్నారు మృతుడి కుటుంబీకుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చెంచు యువకుడిపై ఎలుగుబంట్లు దాడి

శ్రీశైలం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : శ్రీశైల క్షేత్ర పరిధిలో గల హఠకేశ్వరం ఆలయ సమీపం వద్ద అటవీ ప్రాంతంలోనికి కట్టెలు తెచ్చుకునేందుకు వెళ్లిన చెంచు యువకుడిపై ఎలుగుబం ట్లు దాడిచేశాయి. శనివారం మధ్యాహ్నం చెంచుగూడెంకు చెం దిన చిన్నదేవయ్య(20) కట్టెలు కొడుతుండగా ఆకస్మాత్తుగా వచ్చిన ఎలుగుబంటి దాడిచేసి తొడపై గాయంచేసింది. భయాందోళనకు గురైన దేవయ్య గట్టిగా కేకలు వేస్తూ పరుగులు పెట్టేందుకు య త్నిస్తుండగా మరో రెండు ఎలుగుబంట్లు కూడా దాడి చేశాయి. గా యాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం సున్నిపెంట ప్రభు త్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ఆసుపత్రికి తర లిస్తున్నట్లు అటవీశాఖ ఎఫ్ఆర్‌వో ఎం.పరమేశులు తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం డిస్కం అధ్యక్షుడిగా పెద్దయ్య

కల్లూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (డిస్కం) కంపెని అధ్యక్షుడిగా పెద్దయ్య ఎన్నికయ్యారు. శనివారం ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో డిస్కం అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్దయ్యను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తానన్నారు. ఎస్సీఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్‌కు పూల బోకే అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరి సుబ్బన్న, జిల్లా కార్యవర్గ నాయకులు శ్రీనివాసులు, నాగశేషులు, విన్సెంట్, బెళగల్ ఉసేని తదితులు పాల్గొన్నారు.



ఏసీబీ కేసులో కోఆపరేటివ్ ఉద్యోగికి జైలు

కర్నూలు లీగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ లోన్‌లో వన్‌టైమ్ సెటిల్మెంట్ చేయడానికి రూ.10వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఓ అధికారికి కర్నూలు ఏసీబీ కోర్టు శిక్ష ఖరారు చేసింది. అనంతపురం జిల్లా కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రికవరి అధికారి అయిన నిందితుడు ఆర్.సుబ్బయ్యకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2లక్షలు జరిమానా విధిస్తూ కర్నూలు ఏసీబీ కోర్టు న్యాయాధికారి ఎస్.శ్రీవిద్య శనివారం తీర్పు చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరికి చెందిన ఫిర్యాది షేక్ సమీర్ బాషా పట్టణంలో స్టీల్ ఫర్నీచర్ షాపు నిర్వహిస్తుండేవాడు. అతని అత్త టి.మహమ్మదాబీ ఏపీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ అనంతపురం నుంచి గతంలో హౌసింగ్ లోన్ తీసుకున్నారు. ఆ లోన్ మొత్తాన్ని వన్‌టైమ్ సెటిల్మెంట్ చేసుకోవడానికి ఆమె అప్పటి అనంతపురం ఏపీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్‌లో అసిస్టెంట్ రిజిస్ట్రార్, రికవరి అధికారి ఆర్.సుబ్బయ్యను సంప్రదించారు. లోన్ మొత్తం వన్‌టైమ్ సెటిల్మెంట్ చేయడానికి, హైదరాబాదు నుంచి రిపోర్టును తెప్పించడానికి రూ.10వేలు లంచం డిమాండ్ చేశాడు. లంచం ఇవ్వడానికి అంగీకరించని టి.మహమ్మదాబీ తన అల్లుడు షేక్ సమీర్‌బాషాతో కలిసి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులు వలపన్ని 2013 మే నెల 3వ తేదీన నిందితుడు ఆర్.సుబ్బయ్యను అనంతపురంలో సుభాష్ టైర్ ఏజెన్సీ సమీపంలో ఫిర్యాది షేక్ సమీర్ బాషా నుంచి రూ.10వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు విచారించిన ఏసీబీ అధికారులు నిందితునిపై కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశారు. కోర్టులో నిందితునిపై నేరం రుజువు కావడంతో వివిద సెక్షన్ల కింద ఏడు సంవత్సరాల కఠిన కారాగారశిక్ష రూ.2 లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ భగవాన్ వాదించారు.

రాజధాని పేరుతో మరో దోపిడీకి సిద్ధం

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రాజధాని పేరుతో సీఎం చంద్రబాబు నాయుడు మరో దోపిడీకి సిద్ధమవుతున్నారని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి విమర్శించారు. శనివారం ఎస్వీ కాంప్లెక్స్‌లోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజధాని కోసం ప్రభుత్వ క్యాబినెట్‌లో 44,600 ఎకరాల కోసం ఆమోదం తెలిపిందన్నారు. అమరావతి పేరుతో ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు. కర్నూలు ప్రభుత్వ క్వార్టర్స్‌ను హైకోర్టు బెంచ్‌తో కూటమి నేతలు దోచుకోవాలని చూస్తున్నారని, వాటిపై ఆయన మానాలు ఉన్నాయని వ్యక్తం చేశారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగానికి ఏమైనా ఉత్తర్వులు వచ్చాయా అని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో కార్పొరేటర్లు జుబేర్ అహ్మద్, సోంపల్లి క్రిష్ణకాంత్‌రెడ్డి, నాయకులు షరీఫ్, తిరుమలేశ్వర్‌రెడ్డి, రాఘవేంద్ర, కుంట పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

కర్నూలు న్యూసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లానాయకులు సుధాకరప్ప డిమాండ్ చేశారు. శనివారం కేజీ భవన్‌లో లీలావతమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు చార్జీలు సరిపోక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం కూరగాయలు ధరలో అధికంగా ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకుని వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇస్తున్న వేతనం రూ.3 వేలు సరిపోవడములేదని ప్రభుత్వం నెలకు రూ.6 వేలు ఇవ్వాలన్నారు. సమావేశంలో నాయకులు అబ్దుల్‌దేశాయ్, గోపాల్, ప్రధాని, అక్తరున్నీసా, పద్మ,నరేజమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి


హొసేనాపురంలో బూత్ లెవెల్ సభ్యులతో మాట్లాడుతున్న బూత్ అబ్జర్వర్ జీవుల నాయక్

ఓర్వకల్లు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో బూత్ లెవెల్ సభ్యులు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని బూత్ అబ్జర్వర్ జీవుల నాయక్ సూచించారు. శనివారం మండలంలోని హొసేనాపురం గ్రామంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆదేశాల మేరకు బూత్ ప్రక్షాళ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బూత్ క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దస్తగిరి నాగిరెడ్డి, మండల కోకన్వీనర్ జేకే సుధాకర్, నాయకులు మోహన్‌శ్వరరెడ్డి, అభిమన్యు, రాజశేఖర చౌదరి, మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ


స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ బాబు ప్రసాద్

గూడూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): వార్షిక తనిఖీలో భాగంగా గూడూరు పోలీస్ స్టేషన్‌ను కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ తనిఖీ చేశారు. శనివారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ బాబు ప్రసాద్ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట కోడుమూరు సీఐ తబ్రేజ్, గూడూరు ఎస్ హనుమంత రెడ్డి ఉన్నారు.

దేవ శంకర్‌కు సన్మానం

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక వంచలింగాలలోని ఎంపీ బస్తిపాటి నాగరాజు నివాసంలో శనివారం సభ్యుడు కురువ దేవశంకర్‌ను కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు కలిసి శనివారం సన్మానించారు. అలాగే ఎంపీ బస్తిపాటి నాగరాజును కూడా శాలువతో సత్కరించి ప్రత్యేకకథనం జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కురువ సంఘం గౌరవ సలహాదారులు పాల సుంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకే రంగస్వామి, ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, జిల్లా కోశాధికారి కేసీ నాగన్న పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక బీక్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక చైతన్యం, పారదర్శకత, పౌర హక్కులపై అవగాహన పెంపొందించాలనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. సమాజంలో యువత పాత్ర బాధ్యతాయుత పౌర చట్టం గురించి విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రాయపాటి శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

● మంత్రి టీజీ భరత్


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని నగర పాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి నగర పాలక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల్లో పీపీపీ ప్రణాళికల ద్వారా నగర ప్రజలకు ఆధునాతన సౌకర్యాలు,కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి ఏపీ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు. తాగునీటి సరఫరా మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్గా వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రచారం చేయాలని అన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు సమీపంలోని 129 ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదాయాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డా.నాగశివప్రసాద్, ఇంచార్జి సీపీ బి.వెంకటరమణ, ఆర్‌ఓ జునైద్, ఎంఈ మనోహర్‌రెడ్డి, ఏపీఏయూఐఏఎంఎల్ ఎస్ఈ ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సీఎం సహాయ నిధి

కర్నూలు అర్బన్: పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని తన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 25మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్‌లను పంపిణీ చేశారు.

నగరాభివృద్ధికి చిత్త శుద్ధితో పని చేస్తున్నా

కర్నూలు నగరాభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం, స్థానికంగా తాము చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తున్నామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని 8, 18, 45 వ వార్డుల్లో రూ. 1.61 కోట్ల అభివృద్ధి పనులకు కుడా చైర్మన్ సోమిశెట్టితో కలిసి మంత్రి టీజీ భరత్ భూమి పూజ చేశారు. 18 వవార్డులో జోహరాపురం కేసీ కెనాల్ పక్కనున్న క్రైస్తవుల స్మశాన వాటికలో రూ. 18 లక్షలతో మౌళిక వసతుల పనుల ప్రారంభోత్సవం, 8వ వార్డులో పెద్ద పడఖాన కమ్యూనిటీ హాల్ వెనుక దం దేసేగి ప్రాంతాల్లో రూ. 62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణం, 45వ వెంకటరమణ కాలనీ, ప్రేమ్ నగర్ కాలనీల్లో రూ. 49 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు చిన్న పరమేష్, మాణిక్యమ్మ, ఎస్ఈ శేషసాయి ఎంఈ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి, తదితరులు

కర్నూలు ఎడ్యుకేషన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచదేశాల్లోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారతదేశం ఒకటి. ఇంకా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే యువత చేతుల్లోనే ఉందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక శివారులోని రిడ్జ్ పాఠశాలలో ఈ-పోరియా 25 25 కార్యక్రమాన్ని టీజీ భరత్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రిడ్జ్ పాఠశాల సీఈవో గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతి నిజమైన దేశ అభివృద్ధి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తూ విద్యార్థి మేధ వికాసానికి నిరంతరం పాటు పడుతుందని తెలిపారు. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జివిల్యం మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వం సొంతం చేసుకోవడానికి సత్యవర్తనతో కూడిన విద్య విద్యార్థులకు కావాలన్నారు. విద్యాసంస్థల చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ క్రమశిక్షణకు మారు పేరుగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల సీఈవో సౌమ్యగోపినాథ్, వైస్ చైర్మన్ జీ.వంశీధర్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్ కమల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాక్ అసెంబ్లీపై కూడా ఏడుపేనా..?

● కుడా చైర్మన్ సోమిశెట్టి


మాట్లాడుతున్న సోమిశెట్టి

కర్నూలు అర్బన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రజలు, విద్యార్థులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించే తీరులో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించడాన్ని కూడా అంతటా అసెంబ్లీ విమర్శించడం ఎంత వరకు సమంజసమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు విద్యార్థులు విజ్ఞాన సాంకేతిక, ఆర్థిక రంగాల్లో కొంత అవగాహన కలిగి ఉన్నారని, కానీ అంబటి రాంబాబుకు అవగాహన లేకుండా పోవడం వైసీపీ దగా కోరుకు నిదర్శనమన్నారు. అసలు వారు అధికారంలో ఉండగా ఏనాడైనా శాసన సభ కార్యక్రమాలను ఈ విధంగా నిర్వహించారా అని ప్రశ్నించారు. 11 స్థానాల్లో గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజలపై ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

పాఠశాలల బస్సులు తనిఖీ

కర్నూలు క్రైం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేశారు. నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. పాఠశాల బస్సుల్లో ఉన్న సేఫ్టీ, ఎమర్జెన్సీ కిట్లు, డోర్లను పరిశీలించారు. 56 బస్సులను తనిఖీ చేసి 29 బస్సుల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ట్యాక్స్ చెల్లించని రెండు స్కూల్ బస్సులు సీజ్ చేశారు.

ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కర్నూలు అర్బన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్‌పై విద్యావంతులు, సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని రిజిస్ట్రార్ డాక్టర్ జి. శ్రీనివాస్ అన్నారు. శనివారం క్లస్టర్ యూనివర్సిటీలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలను రెడ్ రిబ్బన్ కో-ఆర్డినేటర్ ఎల్లా కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం కేసీ నరు నాగరాజుశెట్టి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: శ్రీధర్‌బాబు

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సహాయ విద్యాధికారి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం నగరంలోని సెయింట్‌జోసెఫ్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో మండల స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. యువ క్రీడలలో పాల్గొని మానసికంగా, శారీరకంగా అభివృద్ధి చెందాలన్నారు. కర్నూలు మండల స్థాయి పోటీలకు ఎంపికై డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఎంపికై ప్రతిభ చాటాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయురాళ్లకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. 80 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమంలో కర్నూలు ఎంఈవో రెహిమాన్ గేమ్స్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, సెయింట్ జోసెఫ్ కళాశాల సీఈవో శౌరిబాబు, పద్మలత, శారద, నాగమణి, జయలక్ష్మి, నరేశ్, బాషా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

‘సంస్కృతిని ప్రతిబింబించిన సంస్కృతం’


అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శాంత

కర్నూలు కల్చరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతిని ప్రతిబింబించిన భాష సంస్కృత భాషే అని, అత్యంత ప్రాచీన భాషను అభ్యసించేందుకు స్కూలిలోని సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ అవకాశం కల్పిస్తోందని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శాంత అన్నారు. శనివారం నగరంలోని సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాలలో, సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ వారి సర్టిఫికెట్ కోర్సు ఇన్ సాంస్క్రిట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా సులభంగా సంస్కృత భాషను నేర్చుకునేందుకు ఒక మంచి అవకాశమని, కొత్తగా చేరేవారు కూడా ఈ కోర్సుల్లో చేరవచ్చని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీవీ సత్యనారాయణ మాట్లాడుతూ నేడు అందరూ 45రోజుల్లో జర్మనీ భాషను నేర్చుకుంటున్నారని, అయితే కేవలం పది రోజుల్లో సంస్కృత భాషను మాట్లాడటం నేర్చుకోవచ్చని సూచించారు. వివేకానంద సంస్కృత పాఠశాల పూర్వ అధ్యాపకుడు బచ్చు సుబ్రహ్మణ్యం, విశ్రాంత వ్యైద్యాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు, కళాశాల సంస్కృత ఆచార్యుడు సునీల్‌కుమార్ శర్మ, సెంట్రల్ సాంస్క్రిట్ యూనివర్సిటీ కోర్సు ట్రైనర్ సంధ్య మాట్లాడుతూ సంస్కృత భాషను ఒకసారి నేర్చుకుంటే శాశ్వతంగా గుర్తుండిపోతుందని, విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

క్లస్టర్ వర్సిటీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు

కర్నూలు అర్బన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల, సిల్వర్ జూబ్లీ కళాశాల, కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. కల్లూరు, ముజఫర్‌నగర్, వెంకాయపల్లె, దిన్నెదేవరపాడు, పసుపల గ్రామాల్లో ఏడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలకు ప్రత్యేక అధ్యాపకులు, విద్యార్థులను ఎంపిక చేశామని పేర్కొన్నారు.

కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయండి

● ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్


మాట్లాడుతున్న సంతోష్‌కుమార్

కర్నూలు న్యూసిటీ, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 19న కర్నూలు నగరంలో జరిగే రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గండల సంతోష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ రాయలసీమ జిల్లాల అధ్యక్షకార్యదర్శుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. సంతోష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని యువత ఉన్నత చదువులు చదివి ఉపాధి కోసం బెంగుళూరు, ముంబై, చెన్నై, ఢిల్లీ వంటి ప్రాంతాలకు వలస వెళ్తున్నారని అన్నారు. ఉపాధి హక్కును సాధించడం కోసమే వచ్చే నెల యంగ్ కమ్యూనిస్టు పేరుతో నగరంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు, తిరుపతి జిల్లా కార్యదర్శి రామకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్, వెంకటేశ్, కడప జిల్లా ఆధ్యక్షుడు ప్రభాకర్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు రణత్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి

సి. బెళగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్ అన్నారు. శనివారం పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ప్రజలు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వస్తే కుర్చీపెట్టి మాట్లాడి వారి సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలన్నారు. ఆయన వెంట కోడుమూరు సీఐ తబ్రేజ్, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు, ఏఎస్ఐలు నాగయ్య పోలీసులు ఉన్నారు.

ఉచిత శిబిరానికి విశేష స్పందన

కోడుమూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కర్నూలు కిమ్స్ హాస్పిటల్, స్థానిక సంఘమిత్ర ఆర్‌కేర్ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత కీళ్ల, గుండె వైద్య శిబిరానికి రోగుల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక సంఘమిత్ర ఆసుపత్రిలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా షుగర్, బీపీ, ఈసీజీ, 2డిఎకో, బీఎండీ, యూరిక్‌యాసిడ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో గుండెనిపుణులు సందీప్‌కుమార్, ఆర్థోపెడిక్ నిపుణులు అన్వేష్, వైద్యులు మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి పరామర్శ

కోడుమూరు రూరల్, నవంబరు 29, (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్యాలకుర్తి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉగాది వెంకటేశ్వర్లు ఇటీవల కారు ఢీకొనడంతో గాయపడ్డారు. శనివారం వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు ఆయనను పరామర్శించారు. మటనపై ఆరా తీశారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో కోడుమూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఆకేపోగు సుగుణమ్మ, లద్దగిరి సింగిల్ విండో అధ్యక్షుడు పట్టి కృష్ణ, డైరెక్టర్ జయరాముడు, తాండ్రపాడు సర్పంచ్ జయన్న నాయకులు బొగ్గుల భాస్కర్, పట్టి మధు, ప్రభాకర్ ఉన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ క్రీడా పోటీలు

ఓర్వకల్లు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపాధ్యాయ క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాధికారి ఓంకార్ యాదవ్ పాఠశాల హెచ్ఎం పి.రామచంద్రారెడ్డి పోటీలను ప్రారంభించారు. మహిళలకు త్రోబాల్ పోటీలు, పురుషులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. మండలంలోని 63 మంది ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన టీమ్‌ను ఎంపిక చేశారు. ఎంపికైన ఉపాధ్యాయులకు డిసెంబరు 13, 14 తేదీల్లో కర్నూలులో జరిగే డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో కర్నూలులో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఉపఎంపీడో హెచ్ఎం బయన్న, ఓర్వకల్లు వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన టీడీపీ నాయకులు


ఎస్ఐను సత్కరిస్తున్న తెలుగు యువత నాయకులు

సి.బెళగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల ఎస్ఐ వేణుగోపాల్ రాజును తెలుగుయువత అధ్యక్షుడు హరి, నాయకులు శనివారం కలిశారు. ఎస్ఐ మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యకలాపాలకు లోను కాకుండా గ్రామాల్లో తమ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మద్యంగుట్కా, పేకాట, మట్కాలాంటివి ప్రోత్సహిస్తే సహించేది లేదన్నారు. యువత పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, మారెన్నగౌడు, ముస్తాక్ గౌస్, వెంకటేశ్వర్లు, సింగిల్ విండో ప్రెసిడెంట్ డాక్టర్ తిమ్మప్ప ఉన్నారు.

రాష్ట్ర హాకీ పోటీలు వాయిదా

కర్నూలు స్పోర్ట్స్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికల హాకీ పోటీలు డిసెంబరు 2, 3, 4, 5 నెల్లూరులో జరగవలసి ఉంది. దిత్వ తుఫాన్ కారణంగా నెల్లూరులో హాకీ మైదానం నీటిలో మునిగి ఉండని రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో స్కూల్ గేమ్స్ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు గమనించాలని ఆయన కోరారు.

రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సీఎం కృషి: ఎమ్మెల్యే


కల్లపరిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే


మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు గౌరు జనార్దన్‌రెడ్డి

కోడుమూరు రూరల్, నవంబరు 29, (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం కల్లపరి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి రవిప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటింటికి కరపత్రాలు అందజేశారు.

● చదువుతో ఉజ్వల భవిష్యత్తు: చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కల్లపరి జడ్పీ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. వంటగదిలో భోజనం నాణ్యత పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో తెలుగు పాఠంపై ప్రశ్నలు అడిగి సమాధానం తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు పాఠాలు పునశ్చరణ చేసుకుంటూ మంచి మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ, ఈరన్న, ఉరుకుందు, కరుణాకర్, శ్రీనివాసులు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, పట్టణ అధ్యక్షుడు గంగాధర్‌నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు పట్టి కృష్ణ, త్రివేది, నాయకులు పాల్గొన్నారు.

కల్లూరు: రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే తనయుడు టీడీపీ నాయకుడు గౌరుజనార్దన్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా..మీకోసం లో భాగంగా ఆయన శనివారం కల్లూరు మండలం ఏగోటూరులో గ్రామంలో పర్యటించి ఇంటింటికీ తిరిగి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ రామాంజనేయులు, ఆర్.లోకేశ్వరరెడ్డి, ఏగోటూరు కూటమి నాయకులు లక్ష్మీవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

గూడూరు: రైతులు రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్ శాఖ మంత్రి, టీడీపీ ముందుకు సాగుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు జె. సురేష్ అన్నారు. శనివారం మండలంలోని ఆర్ కానాపురం గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఏవో దస్తగిరి రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు మహేశ్వర రెడ్డి, కె నాగలాపురం గోపాల్ రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు సుమన్ బాబు, సర్పంచ్ మునిస్వామి, టీడీపీ నాయకులు నరసింహులు, కృష్ణ, రామాంజనేయులు, లింగన్న, ఎల్లప్ప పాల్గొన్నారు.

కర్నూలు రూరల్: రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నాయకులు, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కొంతలపాడు బోయ రామాంజనేయులు అన్నారు. కర్నూలు అర్బన్ మండల పరిధిలోని ఎల్‌పేట గ్రామంలో శనివారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గ్రామ టీడీపీ అధ్యక్షుడు శ్రీరాములు, రుద్రవరం విక్రమ్, విజయ్ కుమార్, ఓబులేసు, చిన్న ఆనుమన్న, కృష్ణుడు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీపీ తిప్పన్న

ఓర్వకల్లు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఓర్వకల్లులోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. అయితే ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశం అంతంత మాత్రంగానే జరిగింది. ఈ సమావేశానికి ఆయా శాఖ అధికారులు, సర్పంచులు దుమ్మా కొట్టారు. గైర్హాజరైన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీడీవో నాగ అనుసూయ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ తిప్పన్న అధ్యక్షత వహించారు. ఎంపీటీసీలు పద్మనాభరెడ్డి, హుసేనాపురం గ్రామంలో నీటి సమస్య, పైపులైన్ గత మూడు ఏళ్లుగా చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సభా దృష్టికి తీసుకురావడంతో తాను కొత్తగా వచ్చానని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాసులు సంజాయిషీ ఇవ్వడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం నెలకొంది. కార్యదర్శులు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రంగనాథ్‌గౌడు, ఉపాధ్యక్షులు పద్మనాభరెడ్డి, సర్పంచులు అయ్యస్వామి, పుష్పమ్మ, శ్రీదేవి రతితమ్మ, శకుంతలమ్మ, ఎంపీటీసీలు నరేజమ్మ, పుల్లయ్య సోమశేఖర్ రెడ్డి, నాగ శిరీష, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శేషమ్మ పాల్గొన్నారు.

ఆదోని జిల్లా ఏర్పాటుతోనే పశ్చిమ ప్రాంత అభివృద్ధి సాధ్యం

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) : పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాలను కలిపి ఆదోని జిల్లా చేయాలని అప్పుడే తమ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ముస్లీం మైనార్టీ మత పెద్దలు ఖాజీ అల్తాఫ్ హుస్సేన్, ఖతీష్ జునాయుడ్ అహ్మద్ అన్నారు. శనివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం వద్ద ఆదోని జిల్లా సాధన సమితి ఏర్పాటు చేసిన దీక్షలో ముస్లీం మైనార్టీలు కూర్చున్నారు. ముస్లీం మైనార్టీ మత పెద్దలు అల్తాఫ్ హుస్సేన్ ఖతిఫ్, జునైద్ అహ్మద్, అడ్వకేట్ తబరేజ్, సద్దాం, యాసిర్, ఫయాజ్, సిద్దికి అర్షద్, మెహబూబ్ భాష, నబి రసూల్, అల్లా బకాష్, ఇక్బాల్ సదుల్లా, అఫ్సర్ భాష, తాహేర్ వలి కూర్చున్నారు. మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు, సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేష్ న్యాయవాది మన్సూర్ అహ్మద్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. పార్టీ కండువాలు పక్కన పెట్టి ఆదోని జిల్లా సాధన కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. ఏళ్ల నాటి డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున జిల్లా సాధన కోసం ఐదు నియోజకవర్గాలలో కార్యక్రమాన్ని చేస్తామని తెలిపారు. జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు ఆదినారాయణ, లలిత, జితేంద్ర, రఘురామయ్య, కృష్ణ మూర్తి గౌడ్, నూర్ అహ్మద్, దస్తగిరి కోదండ విరుపాక్షి, జైభీమ్ సాయిరాం పాల్గొన్నారు.


మైనార్టీలు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

విద్యార్థి గాయత్రికి సన్మానం


విద్యార్థిని సన్మానిస్తున్న మండల అధ్యక్షుడు బలరాంగౌడు

వెల్దుర్తి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ'లో పాల్గొని మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రిగా విద్యార్థిని గాయత్రి అద్భుతమైన ప్రసంగం చేసిందని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీవో శ్రీదేవి ప్రశంసించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శనివారం గాయత్రిని పూలమాల, శాలువా, నగదుతో ఘనంగా సత్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బలరాంగౌడు రూ.10 వేల నగదు, జ్ఞాపిక, రామళ్లకోట రామకృష్ణాచారి రూ.2500 నగదు అందజేశారు. ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ సునీత, విద్యాకమిటీ చైర్మన్ బాబురావు, నాయకులు రామచంద్రుడు, ఎర్రబజారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి


వైద్యులతో మాట్లాడుతున్న ఆర్డీవో భరత్‌నాయక్

తుగ్గలి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి పేదవారికి నాణ్యమైన వైద్యం అందించాలని ఆర్డీవో డా. భరత్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో ప్రభుత్వ వైద్యశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో వైద్యశాల ఆవరణను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది ప్రతిరోజు వైద్యశాలకు వచ్చి విధులు నిర్వహించాలన్నారు. అలాగే హెల్త్‌అసిస్టెంట్లు గ్రామాల్లో పర్యటించి ముందస్తు వ్యాధులను గుర్తించి, రోగులకు సీజనల్ వ్యాధుల పట్ల, వాతావరణ మార్పుల వల్ల వచ్చే వ్యాధులకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు రోజారమణి, అమర్నాథ్ పాల్గొన్నారు.

1 నుంచి దత్త జయంతి వేడుకలు


మొలగవల్లి గ్రామంలో వెలిసిన దత్తాత్రేయస్వామి

ఆలూరు రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో శ్రీ భోగేశ్వరస్వామి సహిత శ్రీమాణిక్యప్రభు దేవాలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను డిసెంబర్ 1వ తేదీ నుంచి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతులు సృష్టి దత్తాత్రేయశర్మ, సృష్టి రవిశర్మ, సృష్టి ప్రవీణ్, గ్రామ పురోహితులు విలేకరులకు తెలిపారు. దత్తాత్రేయ జయంతి వేడుకల్లో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రహదారి నియమాలు పాటించాలి

వెల్దుర్తి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం వెల్దుర్తి శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జీవో నెం.185, గుడ్ సమ్మిట్రన్ యాక్టు, ఐఆర్‌ఏఎస్ ప్రాజెక్టు గురించి వివరించారు. అనంతరం పాఠశాల బస్సును తనిఖీ చేసి యాజమాన్యానికి తగిన సూచనలు చేశారు.

పోటాపోటీగా వేలం

● పెరిగిన రంగనాథ స్వామి ఆలయ ఆదాయం

మద్దికెర నవంబరు 29 (ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో టెంకాయలు, తమలపాకులు, టెంకాయ చిప్పలు, స్వామివారి ఫోటోలు అమ్ముకునేందుకు, తలనీలాలు పోగు చేసుకునేందుకు నిర్వహించిన వేలం పాటలో రంగనాథ స్వామి ఆదాయం పెరిగింది. శనివారం దేవాలయ ప్రాంగణంలో ఆదోని డివిజన్ దేవాలయ తనిఖీ అధికారి వెంకటేశ్, దేవాలయ చైర్మన్ పారా రవికుమార్ ఆధ్వర్యంలో వేలం పాటలు 2025-26 ఏడాదికి సంబంధించిన వేలం పాటలు నిర్వహించగా.. టెంకాయలు అమ్ముకునేందుకు రూ.9లక్షల వేలంపాటను పొద్దుటూరు చెందిన భక్తుడు వెంకటరమణ, తలనీలాలు వెంట్రుకలు పోగు చేసుకునేందుకు రూ.14.60 లక్షలు పాట పాడి భక్తుడు గుంతకల్లు చెందిన శ్రీధర్, కొబ్బరి చిప్పలకు రూ.1.58 లక్షలను పెరవలి చెందిన ఆంజనేయులు, రంగనాథ స్వామి ఫోటోలు అమ్ముకునేందుకు రూ.1లక్షను పెరవలి రంగస్వామి అను భక్తుడు వేలం పాట పాడి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.11వేల ఆదాయం పెరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు..

డిప్యూటీ ఎంపీడీవోగా శివకుమార్ బాధ్యతలు

మద్దికెర నవంబరు 29 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రమైన మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి వై.శివకుమార్‌కు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి రావడంతో శనివారం బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్‌ను సర్పంచ్ బండారు సుహాసిని, పంచాయతీ సలహాదారులు బండారు ఆంజనేయులు అభినందించారు.

మండల సచివాలయ అధికారిగా రఫీ



దేవనకొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామ, వార్డు సచివాలయ అధికారిగా దేవనకొండ పంచాయతి కార్యదర్శి రఫీని ప్రభుత్వం నియమించింది. మండలంలోని 22 సచివాయాల అధికారిగా విధులను నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో గోపాల్ తెలిపారు. సచివాలయాల విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు రఫీ తెలిపారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా ; మండల కన్వీనర్

హాలహర్వి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి కార్యకర్తలకు అండగా ఉంటానని మండల కన్వీనర్ శ్రీధర్ అన్నారు. శనివారం నూతన మండల కన్వీనర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో టీడీపీ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి పాటు పడతానని, పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తామన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడాకారులకు కలెక్టర్ చేయూత


విద్యార్థికి చెక్కును అందిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి రమేష్

ఆలూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆలూరు ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎదగడంతో జిల్లా కలెక్టర్ డా.సిరి రూ.15 వేలు చెక్కును అందించినట్లు గిరిజన సంక్షేమశాఖ జిల్లా అధికారి రమేష్ శనివారం తెలిపారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల క్రీడాకారుడు సంజీవ్‌రాజుకు రూ.5 వేల చెక్కును, అలాగే ఈ పాఠశాలల నుంచి ప్రతి సంవత్సరం జిల్లా, జోన్, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని, వారికి ప్రోత్సాహం కోసం మరో రూ.10 వేలు చెక్కును క్రీడాకారులు ఐశమ్మ, వైష్ణవిలకు పాఠశాల హెచ్ఎం, ప్రిన్సిపాల్ రేఖామణి, జమ్మన్నలకు అందించారు. ఆయన చేతులమీదుగా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమేష్ చేతులమీదుగా రూ.15 వేల చెక్‌ను విద్యార్థులకు అందించారు. జిల్లా కలెక్టర్‌కు ప్రిన్సిపాల్ జమ్మన్న, హెచ్ఎం రేఖామణి, వైస్ ప్రిన్సిపాల్ మెర్రి ఫ్లోరెన్సీ, వార్డెన్ మల్లీశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు క్రిష్ణ, శివ ప్రతాప్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదోని జిల్లా ఏర్పాటు కోసం సీఎంకు వినతి

ఆదోని, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏపీ బెస్తసంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడిని కలిసి ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతపై వినతి పత్రం అందించారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజల్లో ఉన్న బలమైన ఆకాంక్షను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆదోని జిల్లా ఏర్పాటుకు గల కీలక కారణాలను వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

అయ్యప్ప స్వామికి.. వెండి కిరీటం

చిప్పగిరి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): చిప్పగిరి మండలకేంద్రంలో శ్రీ రాచుటయ్యస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి విగ్రహానికి వెండి కిరీటాన్ని శనివారం ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆయన సోదరులు వెంకటేష్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారులు చంద్రశేఖర్, మారుతి పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకుందాం

ఆదోని డీఎస్పీ హేమలత


బైకు ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ హేమలత, పోలీసులు

ఆదోని, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వల్ల తమ ప్రాణాలను రక్షించుకోవచ్చని ఆదోని డీఎస్పీ హేమలత స్పష్టం చేశారు. శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు, పట్టణంలో వాహనదారుల్లో చైతన్యం నింపేందుకు డీఎస్పీ హేమలత భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. నిర్మల్ థియేటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా సాగింది. ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డీఎస్పీ హేమలత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు రాజశేఖర్‌రెడ్డి, శ్రీరామ్, రామలింగమయ్య, ట్రాఫిక్ సీఐ గౌస్, తాలూకా సీఐ నల్లప్పతో పాటు పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

● ఎంపీ బస్తిపాటి నాగరాజును కోరిన గుమ్మనూరు నారాయణ


ఎంపీకి వినతి పత్రం ఇస్తున్న గుమ్మనూరు నారాయణ

ఆలూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వెనుకబడిన ఆలూరు ప్రాంత సమస్యలపై దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న వేదావతి, నగరడోన ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ శనివారం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కలిసి వినతి పత్రం అందించినట్లు ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. ఆస్పరి మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించి పాడై పోయిన రహదారులను బాగు చేయించాలని కోరామన్నారు. గుమ్మనూరు, నంచర్ల గ్రామాల్లో గతంలో కొన్ని రైళ్లు ఆగేవని, తిరిగి రైళ్లు నిలిపేలా చూడాని, మొలగవల్లి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కోరామన్నారు. ఇందుకు ఎంపీ సానుకూలంగా స్పందించారన్నారు. బీజేపీ నాయకులు శ్రీధర్ ఉన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం


నాయకులకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు, టీడీపీ కార్యకర్తలు

ఆదోని, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో శనివారం రైతన్న మీకోసం-రైతన్నసేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నేత ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప హాజరయ్యారు. రైతుల సంక్షేమం, వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రంగస్వామినాయుడు, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రామకృష్ణ, ఎల్ఎల్‌సీ టీవీ చైర్మన్ రామస్వామి, జైశంకర్, రంగన్న, పట్టణ, మండలాధ్యక్షులు తిమ్మప్ప పాల్గొన్నారు.

ఆస్పరి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. శనివారం ఆస్పరి మండలం బిల్లేకల్ గ్రామంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం, అన్నదాత సుఖీభవ పథకాలపై ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కృష్ణయాదవ్, ఆస్పరి సొసైటీ డైరెక్టర్లు సంజన్న, మల్లికార్జున, గోవిందు, సుదర్శన్, శివకుమార్, మహేష్, కృష్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

మద్దికెర:మండలంలోని పెరవలి గ్రామంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు కలిసి శనివారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారి రవి, ఆర్ఎస్‌కే ఇన్‌చార్జి రాజశేఖర్, ఎంపీఈవో మాధవీలత, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పెరవలి రామాంజనేయులు పాల్గొన్నారు.

తుగ్గలి,:రైతులను ఆర్థికంగా ఎదిగేలా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ నాయకులు ప్రతాప్ యాదవ్, డీలర్ సుంకన్న అన్నారు. శనివారం మండలంలోని బొందిమడుగుల, పగిడిరాయి తదితర గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు.

వేతనాల కోసం ధర్నా

ఆలూరు రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బాపురం, చింతకుంట జలాశయం కింద పని చేస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్టు కార్మికులకు ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఆలూరు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్మికుల సంఘం జిల్లా నాయకులు లకీ&పతి, రమేష్, రాఘవ, రవికుమార్, నౌసేపాటి, సీతారాముడు, హనుమయ్య, బసన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల గడువు పెంచాలి

దేవనకొండ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ గృహనిర్మాణల కోసం దరఖాస్తు గడువును పెంచాలని సీపీఐ మండల కార్యదర్శి నర్సారావ్ అన్నారు. ఆదివారంతో గృహనిర్మాణాలకు ఆన్‌లైన్ గడువు ముగుస్తుండటంతో ప్రజలు చాలా మంది దరఖాస్తు చేసుకోలేదన్నారు. మండలంలోని గ్రామాలలో వలసలు వెళ్లడంతో పేదలు ప్రభుత్వ గృహనిర్మాణలకు దూరం కావల్సివస్తుందన్నారు. మరో నెలపాటు గడువు పెంచాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో గోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో కండప్ప, శేకర్, వీరాంజినేయులు, కృష్ణ, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి కీలకం

పత్తికొండ టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అన్నిరంగాల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా కీలకమైందని ఎస్టీయూ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ వనిజాదేవి పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి ఉపాధ్యాయులు భ్రమరాంబ, రంగస్వామి, వెంకమ్మ, వరలకి& తదితరులు పాల్గొన్నారు.

నేల స్వభావంపై విద్యార్థులకు అవగాహన

ఆలూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): స్థానిక మోడల్ స్కూల్‌లో శనివారం పాఠశాల స్థాయి నేల ఆరోగ్యంపై విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త తేజకుమార్ అవగాహన కల్పించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు
● పురుషులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ ఆటల నిర్వహణ


తుగ్గలి: పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ఆదోని అగ్రికల్చర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) : విద్యా బోధనలో బిజీగా ఉన్న ఉపాధ్యాయులు క్రీడల వల్ల మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని మండల విద్యాశాఖ అధికారులు భూపాల్ రెడ్డి, శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో మండలంలోని ఉపాధ్యాయులకు క్రికెట్ త్రోబాల్ జట్ల ఎంపిక జరిగింది. మల్లికార్జున విద్యాలయం కరస్పాండెంట్ సూగురయ్య, భారత్ షా క్రీడా పోటీలను ప్రారంభించారు. మండల కో ఆర్డినేటర్ ఫిజికల్ డైరెక్టర్ రామన్న, క్రికెట్ సెలక్షన్ కమిటీ సభ్యులుగా వెంకటేష్, నందీష్, ప్రసాద్ త్రోబాల్ సెలక్షన్ కమిటీ మెంబర్‌గా అంజనమ్మ పాల్గొన్నారు.

తుగ్గలి:క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచడంతో పాటు శారీరకంగా, దృఢంగా ఉండేలా పెంచుతాయనీ, ప్రతి ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొనాలని ఎంఈవో రమావెంకటేష్ గౌడు, పీఈటీల సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాటశాలల ఉపాధ్యాయులకు క్రికెట్, త్రోబాల్ పోటీలను నిర్వహించి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పీఈటీలు పాండురంగరాజు, శ్రీను, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర:క్రీడాకారులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించిందని మండల విద్యాధికారి రంగస్వామి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు, పురుష ఉపాధ్యయులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ప్రతి ఉపాధ్యాయుడు క్రీడల్లో పాల్గొనడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మోహన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

దేవనకొండ: క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమని ఎంఈవో నిర్మలదేవి అన్నారు. కుంకనూరు జెడ్పీ పాఠశాలలో మండలంలోని ఉపాధ్యాయులకు ఆటల పోటీలను ఎంఈవో ప్రారంభించారు డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి గట్టు తిమ్మప్ప, పాఠశాల హెచ్ఎం మద్దిలేటి, పిడీ రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయాధికారి


ఖైదీతో మాట్లాడుతున్న న్యాయాధికారి పి.జె.సుధ

ఆదోని, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఉపకారాగారాన్ని రెండో అదనపు జిల్లా న్యాయాధికారి పి.జె. సుధ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం జైలు ప్రాంగణాన్ని పరిశీలించి, ఖైదీల యోగక్షేమాలు, వారికి అందుతున్న ఆహార సరఫరా, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిలకు ఉచిత న్యాయ సాయం ముద్దాయిలందరికీ ఉచిత న్యాయవాదిని కల్పించే వెసులుబాటు ఉన్నదని తెలియజేశారు. ఆర్థిక స్థోమత లేనివారు ఎవరైనా ఉంటే వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, లీగల్ ఎయిడ్ సి.ఆనంద్, అలాగే కారాగార సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో మార్పు

మద్దికెర నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పెరవలి, నంచర్ల, కొత్తపల్లి ఫీడర్ కింద వ్యవసాయ తోటల్లో రైతులు సాగు చేసిన పంటలకు ఆదివారం ఒక్కరోజు మాత్రమే ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరం 9గంటల సేపు విద్యుత్ సరఫరా జరుగుతుందని, ఈమార్పును రైతులు గమనించాలని విద్యుత్ ఏఈ మహ్మద్ రఫీ శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కేవీలైన్ వర్క్ పనులు ఉన్నందు వల్ల విద్యుత్ వేళలో మార్పులు చేశామన్నారు. కేవలం ఈ మూడు పీడర్ల కింద మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయన్నారు.మండల పరిధిలోని పెరవలి, నంచర్ల, కొత్తపల్లి ఫీడర్ కింద వ్యవసాయ తోటల్లో రైతులు సాగు చేసిన పంటలకు ఆదివారం ఒక్కరోజు మాత్రమే ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరం 9 గంటల సేపు విద్యుత్ సరఫరా జరుగుతుందని, ఈ మార్పును రైతులు గమనించాలని విద్యుత్ ఏఈ మహ్మద్ రఫీ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కేవీ లైన్ వర్క్ పనులు ఉన్నందు వల్ల విద్యుత్ వేళలో మార్పులు చేశామన్నారు. కేవలం ఈ మూడు పీడర్ల కింద మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయన్నారు.

అమూల్య, సహస్రల అంత్యక్రియలు పూర్తి

వెల్దుర్తి టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం అనంతపురం పట్టణంలో తల్లి, కుమారుల అనుమానాస్పద మృతి విషయం తెలిసిందే. అమూల్య తల్లి స్వగ్రామమైన వెల్దుర్తి పట్టణంలో బంధువులు, స్నేహితుల శోకసంద్రంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. అమూల్య తల్లి స్వగ్రామం వెల్దుర్తి కావడంతో అమూల్య సైతం చిన్నప్పటి నుంచి వారి మేనమామల వద్దనే ఎక్కువ కాలం గడిపింది. వెల్దుర్తి అమ్మమ్మ ఊరు కావడంతో అమూల్యకు ఈ ఊరితో అనబంధం ఎక్కువ.అందుకే ఇక్కడ అంత్యక్రియలు నిర్వహించామని కుటుంబ సభ్యులు తెలిపారు. అమూల్యను అనంతపురం చెందిన రవికుమార్‌కు ఇచ్చి వివాహం చేయగా.. వరకట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేయడంతో తల్లిదండ్రుల చెంతకు వచ్చింది. అయితే తల్లిదండ్రులు, మేనమామలు ఆమె భర్త రవికుమార్‌కు నచ్చజెప్పి జాగ్రత్తగా చూసుకోవాలని వదిలి వెళ్లిన మరుసటి రోజు తల్లి కుమారుడి మరణ వార్త విని ఆ కుటుంబ సభ్యులు, బంధువులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

కఠినంగా శిక్షించాలి:అమూల్య, కుమారుడు మృతికి కారకు లైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్టీ సాధన పోరాట కమిటి జిల్లా అధ్యక్షుడు వెంకటనాయుడు డిమాండ్ చేశారు. కేవలం అదనపు వరకట్నం కోసం వేధింపుల కారణంగానే ఈమె ఆత్మహత్యకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

పత్తికొండ టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ పట్టణంలో శనివారం ఫ్రీ సిట్టింగ్ లోక్‌అదాలత్‌లో నాలుగు కేసులు పరిష్కారమయ్యాయి. స్థానిక న్యాయమూర్తి జోష్ణదేవి నేతృత్వంలో జరిగిన ఫ్రీ సిట్టింగ్ లోక్ అదాలత్‌లో మూడు క్రిమినల్, ఒక సివిల్ కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది రాఘవేంద్ర తెలిపారు.

వెల్దుర్తిలో 'బాల్య వివాహ ముక్తభారత్'

వెల్దుర్తి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన వెల్దుర్తి పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో శనివారం సీడీపీఓ లూక్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దీపారాణి 'బాల్యవివాహ ముక్తభారత్' కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, బాలల హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి, సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలి

చిప్పగిరి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం సర్పంచులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ జూటూరు హేమలత అన్నారు. చిప్పగిరి మండల కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి అందరికీ సంక్షేమ పథకాలను ప్రజల దరఖాస్తులు ఎప్పటికపుడు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ప్రారంభమవ్వగానే పలువురు మండల అధికారులు తమ శాఖల్లో జరిగిన ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఏఈ సోమన్న, విద్యుత్ ఏఈ జంబ్బ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమణమ్మ, ఈఓపీఆర్డీ నాగరాజు, సూపరింటెండెంట్ ।నివాసులు, పంచాయతీ కార్యదర్శులు బాలన్న, ప్రమీల్మ, జయరాంనాయక్, నరేంద్ర, వీఆర్వోలు మల్లికార్జున, ఎంపీటీసీలు భీమ, లింగప్ప, సుంకన్న పాల్గొన్నారు.

మంత్రాలయం పీఠాధిపతికి డాక్టరేట్



పీఠాధిపతికి డాక్టరేట్ ప్రదానం చేస్తున్న ఆఫ్రికా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రవి ఆచార్యులు

మంత్రాలయం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులకు డాక్టరేట్ ప్రదానం చేశారు. శనివారం రాత్రి యోగీంద్ర కళా మండపంలో ఆఫ్రికా యూనివర్సిటీ మైలెస్ లీడర్‌షిప్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టరేట్‌ను ప్రదానం చేసి సన్మానించారు. సామాజిక, ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో విశిష్టతను గుర్తిస్తూ ఐదు నెలల క్రితం ఆఫ్రికా లీడర్‌షిప్ యూని వర్సిటీ డాక్టరేట్‌గా తీర్మానించింది. ఇందులో భాగంగా డాక్టరేట్ ప్రదానం చేశారు. ముఖ్యఅతిథులుగా గౌహతి హైకోర్టు రిటైర్డు చీఫ్ జడ్జి జస్టిస్ శ్రీధర్‌రావు, పద్మశ్రీ వీఆర్ పంచముఖి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పండిత కేసరి విద్వాన్ రాజా ఎస్‌గిరిరాజాచార్, ప్రొఫెసర్ కేటీ రాజేంద్ర కుమార్, ప్రొ.తారనాథ్, ప్రొ.మురళీధర్, హరిదాస్ భట్ పాల్గొని పీఠాధిపతిని అభినందించారు. కార్యక్రమంలో ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, శ్రీపతాచార్, ఐపీ నరసింహమూర్తి, రాజా ఎస్ అప్రమేయాచార్, కృష్ణకౌశిక్, రవి కులకర్ణి, జేపీ స్వామి పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ముఖ్యం



మాట్లాడుతున్న టీడీపీ మండల పరిశీలకుడు ప్రసాద్

కౌతాళం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు ఇప్పటినుంచే కృషి చేయాలని టీడీపీ మండల పరిశీలకుడు ప్రసాద్ అన్నారు. శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు సురేశ్‌నాయుడుతో కలిసి ఎరిగేరి, తోవి, బదినేహల్ గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నాయకులు ఎందుకు ఓడారాన్న విషయాలు పరిశీలించాలన్నారు. ఎలా గెలుస్తామో చర్చించుకోవాలన్నారు. ఈసారి స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి పార్టీ నాయకుల గెలుపే ఏజెండాగా పని చేయాలన్నారు. సమావేశంలో కౌతాళం సింగల్ విండో అధ్యక్షుడు వెంకటపతిరాజు, ఆయా గ్రామాల నాయకులు సతీష్ నాయుడు, ఎరిగేరి బసవరాజు, రామలింగ, వీరేష్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కౌతాళం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పింజారిగేరిలో పింజారి అన్నెపల్లి సాబమ్మ అనే వృద్ధురాలు శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. అంత్యక్రియలకు గ్రామ పెద్దలు చెన్న బసప్ప, ప్రహ్లాదాచారి తమ వంతుగా ప్రహ్లాదాచారి రూ.10వేలు, చెన్న బసప్ప సోదరుడు కాశీవిశ్వనాథ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మృతురాలి భౌతికకాయానికి నివాళి అర్పించారు.

క్రీడలతో మానసికోల్లాసం

కౌతాళం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం సాధ్యమని మండల విద్యాధికారి శోభారాణి అన్నారు. శనివారం మండలంలోని ఎరిగేరి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు మండలస్థాయి క్రీడ పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంఈఓ-2 శోభారాణి ప్రారంభించారు. పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎల్ఈఏపీ డివిజన్ స్థాయి టోర్నమెంట్‌కు ఉపాధ్యాయుల ఎంపిక



క్రికెట్ ఆడుతున్న ఉపాధ్యాయుడు

గోనెగండ్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్ఈఏపీ టోర్నమెంట్ పోటీల్లో భాగంగా మండలస్థాయిలో ఉపాధ్యాయుల కు పోటీలు నిర్వహించి డివిజన్ స్థాయికి ఎంపిక చేశారు. డివిజన్ స్థాయి పోటీలు డిసెంబరు 13,14 తేదీల్లో నిర్వహించనున్నట్లు పీఈటీలు జాకీర్‌హుస్సేన్, నరసింహులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠ, పాఠశాల హెచ్ఎం నాగభూషణం, సుంకేశ్వరి, మన్సూర్‌హుస్సేన్, మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

నిబంధనలను సడలించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సీసీఐ నిబంధనలు సడలించి పత్తిని పూర్తిగా కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాలుకా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనరసయ్య, అబ్దుల్లా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల పత్తి పంట దెబ్బతిన దిగుబడి తగ్గిందన్నారు. సీసీఐ కనీస మద్దతు ధర రూ 8110 ప్రకటించిందన్నారు. కానీ వివిధ కారణాలతో కొనుగోలు చేయకుండా తిరిగి పంపించటం సరికాదన్నారు. దాంతో దళారీలకు అమ్ముకునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉల్లి, మిరప పంటలకు హెక్టారుకు రూ50వేలు ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర లేదా ప్రభుత్వం ఇస్తామన్న ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసమావేశంలో సీఐటీయూ అధ్యక్షుడు గోవిందు, యు. లక్ష్మి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

దాడులకు పాల్పడితే కఠిన చర్యలు

కోసిగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహిళలు, చిన్నారులపైన దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ డి.రమేష్ రెడ్డి హెచ్చరించారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో (జీఎంఎస్‌కే) మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలన్నారు. అపరిచితులకు వ్యక్తిగత వివరాలు, ఫోన్, బ్యాంక్ నెంబర్లు ఇవ్వరాదని ప్రజలకు సూచించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి

● ఏఐసీసీ జిల్లా అబ్జర్వర్ హెచ్‌సీ యోగేష్

● కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎంపికకు అభిప్రాయాల సేకరణ



మాట్లాడుతున్న హెచ్‌సీ యోగేష్

కోసిగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ ఏఐసీసీ జిల్లా అబ్జర్వర్ హెచ్‌సీ యోగేష్ అన్నారు. శనివారం కోసిగిలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో డీసీసీ మాజీ అధ్యక్షుడు బాబురావు అధ్యక్షతన మంత్రాలయం నియోజకవర్గం నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఏఐసీసీ జిల్లా అబ్జర్వర్ హెచ్‌సీ యోగేష్, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగమధు యాదవ్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే మంత్రాలయం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవడానికే సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్‌కు చెందిన బాబురావు కర్నూలు జిల్లా డీసీసీ పదవి తనకు కట్టబెట్టాలని అబ్జర్వర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వాన్ని ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో పత్తికొండ, ఎమ్మిగనూరు పార్టీల ఇన్‌చార్జిలు క్రాంతి నాయుడు, కాశీంవలి, ఓబీసీ చైర్మన్ సాంబశివుడు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, సోహేల్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

రమణీయం.. తిరుమలేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవానికి హాజరైన భక్తులు

కోసిగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దొడ్డి, బెళగల్ గ్రామాల్లో తిరుమలేశ్వరస్వామి రథోత్సవం శనివారం సాయంత్రం వేలాది మంది భక్తుల మధ్య రమణీయంగా సాగింది. కార్తీక మాసం ముగింపు పూజల్లో భాగంగా తిరుమలేశ్వరస్వామికి ఉదయం నుంచి భక్తులు పూజలు చేశారు. టీడీపీ నాయకులు మంచాలా సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి, టీడీపీ తెలుగు యువత జిల్లా నాయకులు పాలకుర్తి దివాకర్ రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి వేర్వేరుగా పూజలు చేశారు. రాత్రి 8 గంటల సమయంలో అశేష భక్త జనవాహిని మధ్యం రథోత్స వం కన్నుల పండువగా ముందుగా సాగింది. సీఐ మంజునాథ్, ఎస్ఐ రమేష్ రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

పేదలకు సేవ చేయడం వరం

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి

● మాధవరంలో కంటి వైద్యశిబిరం



మాట్లాడుతున్న రాఘవేంద్రరెడ్డి

మంత్రాలయం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పేదలకు సేవ చేయడం ఒక వరమని టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం మాధవరం సచివాలయంలో ఎమ్మిగనూరు ప్రముఖ కంటివైద్య నిపుణులు డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ హేమంత్‌కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు సన్మానించుకున్నారు. కార్యక్రమంలో పీవోఆర్ ఆనందరావు, ఆస్పత్రి సిబ్బంది రాఘవేంద్ర, కుమార్, ఇక్బాల్, ఇస్మాయిల్, శాంతి, కవిత, నటరాజ్, శేఖర్, గ్రామకార్యదర్శి వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కౌతాళం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ ఆంజనేయస్వామి దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. బుడుములదొడ్డి, ఎరిగేరి పులిగట్టు, అగసలదిన్నె ఆంజనేయస్వామి దేవాలయాల్లో అర్చకులు మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బుడుములదొడ్డి ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల రథోత్సవాన్ని నిర్వహించారు.



పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



మెప్మా సీఎంఎంకు వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మెప్మా ఆర్పీలకు పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి రాముడు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ మెప్మా ఆర్పీలు చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి పని చేస్తున్నారన్నారు. కనీస వేతనం ఇవ్వడం లేదని, నెలకు ఇచ్చే రూ. 8వేల వేతనం కూడా ప్రతి నెల ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని అన్నారు. పెండింగ్ వేతనాల విడుదల కోసం డిసెంబరు 1న కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న ధర్నాను ఆర్పీలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆర్పీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



గర్భిణులకు, అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

కోసిగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారంతోనే గర్భిణులకు, బాలింతలకు మంచి ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కాత్యాయనీ అన్నారు. శనివారం కోసిగి సెకండ్ సెక్టార్‌లోని 9వ, 5వ అంగన్‌వాడీ సెంటర్లలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపైన, పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు హెబ్సిబారాణి, మద్దమ్మ, పద్మ, లూసమ్మ, శైలజ, జ్యోతి, వెంకటమ్మ, వరలక్ష్మి, నాగలక్ష్మి, నాగవేణి, దేవి, భీమలింగమ్మ, లత పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయాలి: ఎంపీపీ



మాట్లాడుతున్న ఎంపీపీ గిరిజమ్మ

మంత్రాలయం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గ్రామాలు అన్నిరకాలుగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం, అధికారులు కృషిచేయాలని ఎంపీపీ గిరిజమ్మ కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తాగునీరు, విద్య, వైద్యం, ఆరోగ్యం, శిశు సంక్షేమం, రోడ్లు, విద్యుత్, పశు, వ్యవసాయం, ప్రతిపాదించిన పనులు, పురోగతి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు గోవిందమ్మ, వైస్‌ఎంపీపీ రాఘవేంద్ర, మంత్రాలయం సర్పంచు తెల్లబండ్ల భీమయ్య, ప్లానింగ్ అధికారి రాజు, డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయులు, ఏఈలు గోవిందు, వెంకట్రాముడు, మల్లయ్య, ఏపీఎం రాజశేఖర్, పశువైద్య అధికారి సంతోష్‌కుమార్, ఎంఈవో మైనుద్దీన్, సీడీపీవో రాజేశ్వరదేవి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

కోసిగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న మినుములు, వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.వరప్రసాద్ తెలిపారు. శనివారం కోసిగిలోని మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రబీ-2025 సంబంధించి వందశాతం సబ్సిడీపై మినుముల విత్తనాలు, 40 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు అందిస్తున్నారన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

మంత్రాలయం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంచాల సింగిల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అన్నారు. మంత్రాలయంలోని రామచంద్ర నగర్‌కు చెందిన టీడీపీ కార్యదర్శి కంసలి నరసింహా తల్లి మారెమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు, మంచాల సింగిల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వరదరాజులు, డీసీ తిమ్మప్ప, రాజు, పవన్ కుమార్, భీమిరెడ్డి, మేకలవెంకటేష్ పాల్గొన్నారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం





గాజులదిన్నెలో రైతులకు కరపత్రం అందజేస్తున్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, నౌలేకల్‌లో..

గోనెగండ్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రైతన్నలకు కూటమి ప్రభుత్వం ఎల్లవేళల అండగా ఉంటుందని రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం గాజులదిన్నె గ్రామంలో రైతన్న మీ కోసం మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకుడు హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతు సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ప్రభాకర్‌నాయుడు, గాజులదిన్నె మత్స్య సహాకారం సంఘం అధ్యక్షుడు రంగస్వామి, రైతులు పాల్గొన్నారు.

● నౌలేకల్ గ్రామంలో..

పెద్దకడబూరు : మండలంలోని నౌలేకల్ గ్రామంలో టీడీపీ రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న సబ్సిడీలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, మీసేవ ఆంజినేయులు, బొగ్గుల తిక్కన్న పాల్గొన్నారు.

● సింగరాజనహళ్లిలో..

మంత్రాలయం: కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ కొండంత అండగా నిలుస్తోందని మంచాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎన్ రామకృష్ణ రెడ్డి అన్నారు. శనివారం సింరాజనహళ్లి గ్రామంలో టీడీపీ నాయకుడు రాజారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్ఎం గోపాల్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ చావడి వెంకటేష్, మాజీ జడ్పీటీసీ ఆర్ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. సొసైటీ డైరెక్టర్లు చాపల నగేష్, పవన్, చంద్ర, నరసింహ, లక్ష్మన్న, వేమిరెడ్డి, యూనిట్, బూత్ ఇన్‌చార్జీలు, నాయకులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలి

● సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న

● రిలే దీక్షకు బీఎస్ఎస్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మద్దతు



దీక్షకు మద్దతు తెలుపుతున్న బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం ఇవ్వాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 13వ రోజుకు చేరింది. దీక్షలకు బీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు చార్లెస్, బహుజన్ సేవా సమితి అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ విధులు నిర్వర్తిస్తూ 13 మంది కార్మికులు మరణించారని బాధిత కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. వీరికి తక్షణమే ఉద్యోగాలు కల్పించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తిమ్మగురుడు, ఈరన్న, విక్రమ్, ఆశా జ్యోతి, ఆగారమ్మ, సుమాంజలి, నబినసిమా, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఎమ్మిగనూరు టౌన్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం శ్రీనివాస సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కోటి సంతకాల సేకరణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్య విద్య, విద్య అందిచాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరించి పేదలకు ఉచిత విద్య, వైద్యాన్ని దూరం చేస్తుందన్నారు. ప్రజలు గమనించి వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో ఖాదర్‌బేగ్, గడ్డం నారాయణరెడ్డి, బజారి, లతారెడ్డి, బంగి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

పెద్దకడబూరు , నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని నౌలేకల్, గవిగట్టు, చిన్నతుంబళం, మురవణి ఉన్నత పాఠశాలలో శనివారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, మండల అధ్యక్షుడు మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

భగవద్గీతను నేర్పించాలి



మాట్లాడుతున్న బ్రహ్మనిష్ట అవిక్రానంద సరస్వతి స్వామిజీ

కోసిగి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు భగవద్గీతను నేర్పించడం వల్ల ధైర్యం, ఏకాగ్రత పెరుగుతుందని బ్రహ్మనిష్ట అవిక్రానంద సరస్వతి స్వామిజీ అన్నారు. శనివారం కోసిగిలోని గీతా మందిరంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. మండలంలోని 12 పాఠశాలల నుంచి 350 మందికిపై విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో శివరామదూత ఆశ్రమం, కామవరం బ్రహ్మనిష్ట సాత్వానంద స్వామిజీ, మండల విద్యాధికారి బాలయ్య, కుమార్ దొర, రమేష్, శ్రీనివాసనంద స్వామి, శ్యాం దొర, కృష్ణమూర్తి, ఎరిగేని శ్రీనివాసులు, డా.గోపాల్, రంగస్వామి, నారాయణ, సాయి కుమార్, సురేష్, గోవర్ధన్, గిరిబాబు, మధు పాల్గొన్నారు.

శ్రీమఠంలో ఆకట్టుకున్న దాసవాణి



సంగీత కచేరిలో బెంగళూరు కళాకారులు

మంత్రాలయం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠంలో బెంగళూరుకు చెందిన కళాకారులు మంజులగురురాజ్, సేతుమాధవ్, ప్రభం జన వారిచే నిర్వహించిన దాసవాణి సాహిత్యం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శనివారం యాగశాలలో నిర్వహించిన ఆధ్యాత్మిక భక్తి పాటలు అలరించాయి. సంగీత కచేరి చేసిన కళాకారులకు పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు నగదు,ఫల,పుష్ప, శేషవస్త్రం ఇచ్చి ఆశీర్వాదించారు. కార్యక్రమంలో మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, ఐపీ నరసింహమూర్తి, శ్రీపతి ఆచార్, పద్మనాభ ఆచార్,జయతీర్థ ఆచార్, వ్యాసరాజ ఆచార్‌లు పాల్గొన్నారు.

ఎద్దుల బండిని ఢీకొట్టిన కర్ణాటక బస్సు

● ఇద్దరికి తీవ్రగాయాలు

మంత్రాలయం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాధవరం గ్రామం సరిహద్దులోని తుంగభద్ర నది బ్రిడ్జిపై ఎద్దుల బండిని బస్సు ఢీకొట్టింది. ఇద్దరికి తీవ్రగాయాలు కాగా ఒక ఎద్దు మృతి చెందగా మరో ఎద్దు ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఈప్రమాదం శనివారం జరిగింది. వివరాలిలా.. గ్రామానికి చెందిన బోయ వీరేష్, బోయ భీమేష్ అనే వ్యక్తులు వరి గ్రాసం కోసం కర్ణాటకకు వెళ్తుండగా బెంగుళూరు నుంచి రాయచూరుకు వెళ్తున్న స్లీపర్ గ్రీన్‌లైన్ ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతిచెందింది. మరో ఎద్దు ప్రాణాపాయస్థితిలో ఉన్నది. ఎద్దుల బండిపై ఉన్న బోయవీరేష్, బోయభీమేష్ తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మాధ వరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. రైతుకు దాదాపు రూ. 3లక్షల దాకా నష్టం వాటిల్లింది.